


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 85, పేజీలు - 08

బుధవారం, జులై 24, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



# బడ్జెట్ రూపకల్పనలో 9 ప్రధానాంశాలు

## తొమ్మిది రంగాల్లో నాలుగింటికి పెద్దపీట

- వరుసగా ఏడోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్
- మోదీ 3.0 ప్రభుత్వ ప్రాధామ్యాలను వివరించిన ఆర్థిక మంత్రి
- వచ్చే ఐదేళ్లలో రూ. 2 లక్షల కోట్లతో 4.1 కోట్ల మందికి ప్రయోజనం చేకూర్చే పథకాలు
- వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ. 1.52 లక్షల కోట్ల కేటాయింపు
- ఐదు రాష్ట్రాల్లో జన్ సమర్థ్ ఆధారిత కిసాన్ క్రెడిట్ కార్డులు

### బడ్జెట్ సమగ్ర స్వరూపం ఇదిగో

- కేంద్ర వార్షిక బడ్జెట్ రూ.48.21 లక్షల కోట్లు
- ప్రభుత్వానికి సమకూరే మొత్తం ఆదాయం (అంచనా) రూ.32.07 లక్షల కోట్లు
- ఇందులో పన్నుల ద్వారా వచ్చే ఆదాయం రూ.28.83 లక్షల కోట్లు
- అప్పులు, పన్నేతర ఆదాయాలు రూ.16 లక్షల కోట్లు (అంచనా)
- ద్రవ్యలోటు 4.9 శాతంగా (అంచనా)

### పన్ను శ్లాబుల్లో మార్పులు చేర్పులు

- కొత్త పన్ను విధానంలో రూ.3 లక్షల వరకు ఆదాయం ఉన్న వారికి ఎలాంటి పన్నూ లేదు.
- గతంలో రూ.3-6 లక్షల శ్లాబులో 5 శాతంగా పన్ను ఉండగా.. దాన్ని రూ.7 లక్షలకు పెంపు
- గతంలో రూ.6-9 లక్షల శ్లాబుకు 10 శాతం పన్ను ఉండగా దాన్ని రూ.7
- 10 లక్షలకు మార్పు
- ఇక రూ.10 లక్షల వార్షిక ఆదాయం ఉన్న వారికి 10 శాతం పన్ను వర్తింపు
- రూ.10-12 లక్షల వరకు 15 శాతం పన్ను
- రూ.12- 15 లక్షల 20 శాతం
  పన్ను రూ.15 లక్షల పైన 30 శాతం పన్ను



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** మోదీ 3.0 లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తొలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. మధ్యతరగతి వర్గాల ఆకాంక్షలు, వికసిత్ భారత్ లక్ష్యంగా నరేంద్ర మోదీ ప్రభుత్వం బడ్జెట్‌ను రూపొందించింది. 9 అంశాలను ప్రాధాన్యంగా తీసుకుని బడ్జెట్‌ను రూపొందించారు. వ్యవసాయ రంగంలో ఉత్పాదకతను పెంచడం.. ఉద్యోగ కల్పన- నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక రంగం, రీసెర్చ్- ఇన్నోవేషన్, మానుఫాక్చరింగ్-సర్వీసెస్, భవిష్యత్ తరం సంస్కరణలు అంశాలను ప్రాధాన్యంగా తీసుకుని ఈ బడ్జెట్‌ను తయారు చేసినట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఈ క్రమంలోనే బడ్జెట్‌లో సామాన్యులు, మధ్య తరగతి ప్రజలకు కేంద్రం కొంత ఊరటను కల్పించింది. వరుసగా ఏడోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. రికార్డు సృష్టించారు. ఇప్పటివరకు 6 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన మొరార్జీ దేశాయ్ రికార్డును నిర్మలమ్మ బద్దలు కొట్టారు. 2019 మే 30 వ తేదీ నుంచి కేంద్ర ఆర్థిక మంత్రిగా కొనసాగుతున్న నిర్మలమ్మ అప్పటి నుంచి వరుసగా బడ్జెట్‌లను ప్రవేశపెడుతూనే ఉన్నారు. ఈసారి ఒక 1.22 గంటల పాటు బడ్జెట్ ప్రసంగాన్ని నిర్మలమ్మ చదివి వినిపించారు. 48.02 లక్షల కోట్లతో కేంద్ర బడ్జెట్ ను ఆర్థికమంత్రి ప్రవేశపెట్టారు. ఇందులో మొత్తం ఆదాయం 32.047 లక్షల కోట్లుగా తెలిపారు. పన్ను ఆదాయం 28.08 లక్షల కోట్లు. అప్పులు, పన్నేతర ఆదాయం 16 లక్షల కోట్లుగా అంచనా వేశారు. అలాగే ద్రవ్యోల్బణం 4.9 శాతంగా లెక్కించారు. అంతర్జాతీయంగా ఉన్న అస్థిర పరిస్థితుల ప్రభావం భారత్ లోనూ ద్రవ్యోల్బణానికి కారణమవుతోందని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. పేదలు, మహిళలు, యువత రైతులే లక్ష్యంగా ఇప్పటికే మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టినట్లు నిర్మల తెలిపారు. ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజనను మరో ఐదేళ్లకు పొడిగించినట్లు ఆమె వెల్లడించారు. దీంతో 80 కోట్ల మందికి ప్రయోజనం కలుగుతోందన్నారు. ఈసారి 9 రంగాలకు ప్రాధాన్యమిస్తూ బడ్జెట్ ను ప్రవేశపెడుతున్నామన్నారు. ఐదు పథకాల ప్రధానమంత్రి ప్యాకేజీని నిర్మల వెల్లడించారు. ఇది 6లో

## బడ్జెట్‌లో తెలంగాణకు ప్రాధాన్యత ఇచ్చాం

- బడ్జెట్‌పై కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి స్పందన
- తెలంగాణకు నిధులివ్వలేదనడం మూర?త్వానికి నిదర్శనమని విమర్శ
- తెలంగాణ సహా దేశంలోని
- వెనుకబడిన జిల్లాలకు నిధుల కేటాయింపు 6లో



## 2 బిల్లులకు ఏపీ అసెంబ్లీ ఆమోదం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ అసెంబ్లీలో మంగళవారం పలు కీలక బిల్లులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ - 2022 (భూ యాజమాన్య హక్కు చట్టం), ఆరోగ్య వర్సిటీ పేరు మార్పు బిల్లులకు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. దీంతో విజయవాడలోని ఆరోగ్య వర్సిటీకి ఎన్టీఆర్ పేరు పునరుద్ధరించారు. ఈ మేరకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు సభలో కీలక ప్రకటన చేశారు. అయితే, ఒక్క ఆంగ్ల పదం కూడా వాడకుండా బిల్లులు ఆమోదం పొందినట్లు స్పీకర్ సభలో ప్రకటించారు. పూర్తిగా తెలుగులోనే సభాపతి ప్రకటన చేయడంపై సభ్యులు అభినందనలు 6లో

## ఇది బాధాకరమైన తీర్మానం

### - అసెంబ్లీలో రేవంత్‌రెడ్డి

- ప్రారంభమైన తెలంగాణ బడ్జెట్ సమావేశాలు
- దివంగత ఎమ్మెల్యే లాస్యనందిత మృతికి సంతాపంగా తీర్మానం
- 8 రోజుల పాటు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు
- 25వ తేదీన బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న ప్రభుత్వం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ శాసనసభ సమావేశాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ బడ్జెట్ సమావేశాలను 9 రోజుల పాటు నిర్వహించనున్నారు. అయితే మధ్యలో ఒకరోజు ఆదివారం వస్తుండటంతో 8 రోజులు సమావేశాలు జరగనున్నాయి. తొలిరోజు సభలో కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత అకాల మరణానికి సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. సభ అనంతరం బీఏసీ సమావేశం నిర్వహించారు. స్పీకర్ అధ్యక్షతన నిర్వహించిన బీఏసీ సమావేశంలో సభ నిర్వహణ తేదీలు, ఎజెండాను ఖరారు చేశారు. ఇందులో భాగంగా 25న ఉదయం 9 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశమై బడ్జెట్‌కు 6లో

## అభివృద్ధి చెందిన దేశానికి పునాది వేసే బడ్జెట్ ఇది

### - బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం మోదీ స్పందన



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ 2024-25పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల జల్లు కురిపించారు. ఈ బడ్జెట్ సమాజంలోని అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చుతుందని, అభివృద్ధి చెందిన దేశానికి పునాది వేస్తుందని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. మధ్య తరగతి జీవుల సాధికారతకు దోహదపడుతుందని, ఉద్యోగాల కల్పనకు అపూర్వమైన ప్రోత్సాహకాన్ని ఇస్తుందని అభిలషించారు. బడ్జెట్ కేటాయింపులతో గ్రామీణ, పేదలు, రైతులు లబ్ధిపొందుతారని అన్నారు. విద్య, నైపుణ్యాల ప్రమాణాలను పెంచుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ యువతకు కొత్త మార్గాలను చూపుతుందని అన్నారు. ఇక మధ్యతరగతి జీవులకు 6లో

## బిడ్డ జైల్లో ఉంటే తండ్రిగా నాకు బాధ ఉండదా.?

### - కేసీఆర్ కీలక వ్యాఖ్యలు

6లో



## హూ కిల్డ్ బాబాయ్.? త్వరలోనే జవాబు

### - ఏపీ అసెంబ్లీలో సీఎం చంద్రబాబు సంచలన ప్రకటన



**అమరావతి (ప్రశ్న న్యూస్)** 'హు కిల్డ్ బాబాయ్' అనే ప్రశ్నకు త్వరలోనే జవాబు వస్తుందని ఏపీ సీఎం చంద్రబాబు అసెంబ్లీలో ప్రకటించారు. వివేకా హత్య కేసు అంశంపై ఆయన సభలో ప్రస్తావించారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రంలో దౌర్జన్యాలు, బెదిరింపులు, అవమానాలు, హత్యా ఘటనలు ఎక్కువయ్యాయని మండిపడ్డారు. ప్రశ్నిస్తే కేసులు పెట్టి వేధించే పరిస్థితి ఉండేదని అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో 'హు కిల్డ్ బాబాయ్.?' అనే ప్రశ్నకు జగన్ సమాధానం తేల్చలేకపోయారని ఇప్పుడు జవాబు వస్తుందని చెప్పారు. వివేకా హత్య కేసు అనేక మలుపులు తిరిగిందని హత్య జరిగాక ఘటనా స్థలికి సీఐ వెళ్లారని చెప్పారు. సీబీఐకి విషయం తెలపడానికి సీఐ వెళ్లారని కానీ, వైసీపీ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడిందని 6లో

## అది కుర్చీ బచావో బడ్జెట్

### - రేవంత్ తీవ్ర విమర్శలు

- మోదీని పెద్దన్న పాత్ర పోషించాలని అడిగితే తెలంగాణకు అన్యాయం చేశారని ఆగ్రహం
- ఎన్డీయే సర్కార్‌ది కుర్చీ బచావో బడ్జెట్ అని ఎద్దేవా
- బడ్జెట్‌లో జరిగిన అన్యాయానికి కిషన్ రెడ్డిదే బాధ్యత అని విమర్శ
- దక్షిణాది రాష్ట్రాల సీఎంలతో మాట్లాడుతానన్న సీఎం
- కేసీఆర్ సభకు వచ్చి బడ్జెట్‌పై నిలదీయాలన్న ముఖ్యమంత్రి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్-2024పై తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. జూబ్లిహిల్స్ లోని తన 6లో

## ప్రతిపక్ష నేత హోదా ఇప్పించండి

### - హైకోర్టులో జగన్ పిటిషన్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో తాజా సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత 11 సీట్లకే పరిమితమైన వైఎస్ జగన్ నేతృత్వంలోని వైసీపీ రాష్ట్ర అసెంబ్లీలో ప్రధాన విపక్షంగా గుర్తింపు కోసం 6లో

## నీట్ పరీక్ష మరోసారి నిర్వహించాల్సిన అవసరం లేదు

### - నీట్ పరీక్షపై సుప్రీం సంచలన తీర్పు

- బీహార్ లో రెండు చోట్ల పేపర్ లీకైందని వెల్లడి
- 150 మంది విద్యార్థులు లబ్ధి పొందారని స్పష్టీకరణ
- దేశమంతా లీకైనట్టు ఆధారాలు లేవని వివరణ




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశంలో గత కొన్ని రోజులుగా తీవ్ర సంచలనం సృష్టించిన నీట్ యూజీ 2024 పరీక్ష పేపర్ లీకేజీ కేసులో సుప్రీంకోర్టు విచారణను ముగించింది. ఈ నేపథ్యంలోనే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ కీలక తీర్పు వెలువరించారు. ఈ సందర్భంగా నీట్ క్వశ్చన్ పేపర్ లీకైన మాట వాస్తవమేనని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. నీట్ అంశంపై విచారణ ముగియడంతో సీజేఐ ధర్మాసనం మంగళవారం తుది తీర్పును వెలువరించింది. నీట్ మళ్లీ నిర్వహించాలన్న డిమాండ్‌ను కొట్టివేసిన అత్యున్నత న్యాయస్థానం ఆ అవసరం లేదని స్పష్టం చేసింది. జార?ండ్, బీహార్ వంటి రాష్ట్రాల్లో నీట్ యూజీ పేపర్ లీక్ అయిందని వచ్చిన ఆరోపణలు నిజమేనని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ వెల్లడించారు. జారండ్‌లోని హజారీబాగ్, బీహార్ రాజధాని పాట్నాలోని పలు పరీక్ష కేంద్రాల్లో నీట్-యూజీ ప్రశ్నపత్రం లీకైందన్న మాట వాస్తవమని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై 6లో

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు గుండు సున్నా

- తెలంగాణా పై కేంద్రం వివక్ష - ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యలి
- ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి రాష్ట్రానికి నిధులు తేలేకపోయారులి
- తెలంగాణా కేంద్ర మంత్రులు రాజీనామా చేయాలి
- ఇది మోదీ కుర్జీ బచావో బడ్జెట్
- సబ్ కా సాత్ పెద్ద బోగస్.. వికసిత్ భారత్ లో తెలంగాణ లేదా.?
- కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర ఆన్యాయంపై విప్ ఐలయ్య ఆగ్రహం
- రాష్ట్రం పట్ల కేంద్రం కక్షాపూరిత వైఖరిపై నిరసన తెలుపుతామన్న



**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మొండిచేయి చూపారని రాష్ట్రానికి పెద్దగా నిధులు కేటాయించపోవడం పై ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ఢిల్లీ వెళ్లి మోదీ ని నిధులు కేటాయించలని అడిగినా మోడీ సర్కారు తెలంగాణా పై దయ చూపలేదన్నారు. తెలంగాణ పై కేంద్ర ప్రభుత్వం పక్షపాత వైఖరిని అవలంభిస్తుందని బడ్జెట్ లో రాష్ట్ర ప్రాజెక్ట్ లకు మొండి చేయి చూపిందని కేంద్రం తెలంగాణా పై వివక్ష చూపుతుందని రాష్ట్రం లో ఎనిమిది మంది బీజేపీ ఎంపీ లు ఉన్నా తెలంగాణాకు బడ్జెట్ కేటాయించకపోవడం పై ఎందుకు నోరు మెదపడం లేదని అన్నారు. తెలంగాణా పై బీజేపీ ఎంపీలకు ప్రేమ ఉంటే కేంద్రం తో కొట్లాడి తెలంగాణా కు నిధులు తేవాలని కోరారు లేకపోతే రాజీనామా చేయాలన్నారు, మిత్రపక్షం ఆంధ్రప్రదేశ్ కు బడ్జెట్ లో నిధులు మల్లింపుకుంటుంటే మన రాష్ట్ర బీజేపీ ఎంపీ లు అసలు ఏమి పట్టించుకుంటున్నారు తెలంగాణ కు అన్యాయం జరుగుతుందని ఆరోపించారు.

## కమ్యూనిటీ భాగస్వామ్యంతో క్షయ నిర్మూలన




**తుక్కుగూడ (ప్రశ్నాన్యూస్)** క్షయ నిర్మూలనలో కమ్యూనిటీ భాగస్వామ్య అవసరం ఎంతో ఉందని తుక్కుగూడ మున్సిఫల్ కమీషనర్ వెంకట్ రామ్ అన్నారు. తుక్కుగూడ మున్సిఫల్ కార్యాలయంలో జాతీయ క్షయ నిర్మూలన, టీబి అలర్ట్ ఇండియా వారి ఆద్వర్యంలో క్షయ వ్యాధిపై అవగాహణ కల్పించే కార్యక్రమంలో వివిద పరిశ్రమలకు చెందిన ప్రతినిధులకు ఒక రోజు శిక్షణ తరగతులను నిర్వహించిన సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గోన్న మున్సిఫల్ కమీషనర్ వెంకట్ రామ్ మాట్లాడుతు క్షయ అంతానికి ప్రతి ఒక్కరు సహకారం అందించాలని కోరారు. ముఖ్యంగా పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని, కార్మికులకు వ్యాధి పట్ల అవగాణ కల్పించేందుకు సంఘాల నాయకులు చోరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీబి అలర్ట్ ఇండియా ప్రతినిధులు పురుషోత్తం, ప్రేమ్ కుమార్, సత్యప్రసాద్, వినోద్, టీయంసీ. జంగయ్య, రామక్రిష్ణ, వెల్ సూన్, ఎన్.టి.ఈ.పి. ప్రతినిధులు, పాల్గోన్నారు.

## ఉత్తమ హెల్త్ వాలంటీర్ అవార్డు బహుకరణ




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఆర్టీసీ యాజమాన్యం ఉద్యోగుల ఆరోగ్యన్ని దృష్టిలో ఉంచుకొని గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ కార్యక్రమం కోసం డిపో ల వారీగా హెల్త్ వాలంటీర్ లను నియమించి వారి ద్వారా ఉద్యోగుల కూ వివిధ చికిత్స లూ చేయించి, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పది డిపో లను ఎంపిక చేసి అందులో భాగంగ మంగళవారం ఆర్టీసీ కళ్యాణ మండపం లో ఆర్టీసీ ఏండి సజ్జన్నార్ చేతుల మీదుగా ముషీరాబాద్ డిపో హెల్త్ వాలంటీర్ లూ ఎం మాధురి, విజయ్ కుమార్ లను శాలువా తో సత్కరించి, ప్రశంస పత్రం, బహుమతులతో ఘనంగా సత్కరించారు. ముషీరాబాద్ డిపో మేనేజర్ కిషన్ రావు, అసిస్టెంట్ మేనేజర్ కళ్యాణి, కండక్టర్, డ్రైవర్ అందరు అభినందనలు తెలియజేశారు.

## బోగత జలపాతంలో యువకుడు మృతి



**వాజేడు (ప్రశ్న న్యూస్)** స్నేహితులతో కలిసి జలపాతం లోకి దిగిన యువకుడు మృతి చెందిన సంఘటన ఖమ్మం జిల్లా వాజేడు మండలం బొగత జలపాతం వద్ద మంగళ వారం మధ్యాహ్నం చోటుచేసుకుంది.వరంగల్ జిల్లా ఏనుమాముల మార్కెట్ సుందరయ్య నగర్ గ్రామానికి చెందిన బొనగాని జస్వంత్ (19) అనే యువకుడు తన తోటి మిత్రులైన సాయి కిరణ్, నాగేంద్ర, సుశాంత్ వంశీ గౌస్ కలిసి చీకుపల్లి బొగతను సందర్శించడానికి వచ్చారు.బొగత అందాలను తిలకిం చిన స్నేహితులు బొగతలో స్నానం చేసేందుకు దిగారు.వరద ఉధ్ధృతి ఎక్కువగా ఉండడంతో జస్వంత్ నీటమునిగి గల్లంతయ్యాడు.ఈ విషయం తెలుసుకున్న వెంకటాపురం సీఐ బండార్ కుమార్, వెంకటాపురం ఎస్సై తిరుపతి సంఘటన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టగ యువ కుడి మృతదేహం లభ్యం కావడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.ఈ యువకుడు వాగ్దేవి కళాశాలలో బీటెక్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. తోటి మిత్రులతో కలిసివచ్చి కానరాని లోకాలకు వెళ్లిపో వడంతో స్నేహితులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపిస్తు న్నారు.

## ఎల్లమ్మ జాతర ఉత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) కౌడిపల్లి పట్టణ కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణము మరియు బోనాల జాతర మహోత్సవంలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి రాజి రెడ్డి, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి మెదక్ జిల్లా ప్రజలు, రైతులందరూ పాడి పంటలతో వర్ధిల్లాలని ప్రతి ఇంట్లో సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో విరాజిల్లాలని అమ్మవారిని వేడుకున్నరు.ఈ కార్యక్రమంలో టిపిసీసీ రాష్ట్ర నాయకురాలు సుహాసిని రెడ్డి, శేషసాయి రెడ్డి, కర్ణకర్ రెడ్డి, వెల్దుర్తి మండలం మాజీ ఎంపీపీ నరేందర్ రెడ్డి,రాజు, క్రిష్ణ, నర్సాపూర్ పిఎసిఎస్ చైర్మన్ రాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్లో తెలంగాణకు "గాడిద గుడ్డు"

### - కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్



**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )** తెలంగాణ నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు, ఆరుగురు ఎంపీలు ఉన్నా తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్లో ఏపీకి నిధులు, తెలంగాణ కు "గాడిద గుడ్డే" అన్న చందంగా కేటాయింపులు ఉన్నాయని జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డభాగ్యరాజ్ కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించాడు ప్రధాని మోదీకి ఆదాని ,అంబానీ ల మీద ఉన్న ప్రేమ "తెలంగాణ"పై లేదనడానికి ఇదే నిదర్శనం అన్నాడు మూడుసార్లు అధికారం చేపట్టిన మోడీ సర్కార్ తెలంగాణకు ఈ బడ్జెట్ లో కూడా తీరని అన్యాయం చేశారని దుయ్యబడ్డారు.

## ముదిరాజ్‌లను బీసీ డి నుండి బీసీఏలోకి మార్చాలి



సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ప్రబుత్వాన్ని డిమాండ్ చేశారు. బన్సీలాల్ పేట్ లోని ముదిరాజ్ భవనంలో మంగళవారం జరిగిన ముదిరాజుల సమావేశానికి కాసాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు నుండి ఆదేశాలు వచ్చి 8 ఏళు గడుస్తున్నా ఇప్పటికీ అమలు పరచక పోవడం సోచనీయమని అన్నారు. ఈ ఆర్డర్లను అమలు పరచడం వలన ఏ ఒక్క కులానికి కూడా నష్టం జరగదని చెప్పారు. బీసీ కార్పొరేషన్ కు ప్రభుత్వం సరైన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. జీ. ఓ. ఎం. ఎస్ నం 15, 2009 పునరుద్ధరిస్తామని జాతీయ కాంగ్రెస్ 2023 అభయహస్తం ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిందని, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో సైతం వాగ్దానం చేసిందని గుర్తు చేశారు. వారు ఇచ్చిన హామీ ప్రకారమే బీసీ డీ నుండి బీసీ ఏ లోకి మార్చాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో ముదిరాజులు అన్ని విధాలుగా వెనుకబడి ఉన్నారని, తెలంగాణ రాష్ట్ర అవతరణ పోరాటంలో సైతం ముందుండి పోరాటం చేశారని వివరించారు.ప్రభుత్వం మారింది కొత్తగా అధికారులు వచ్చారు కాబట్టి వారందరికీ గుర్తు చేయడం కోసం మళ్ళీ దశల వారీగా కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రికి కూడా వినతి పత్రం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు



**పటాన్ చెరు (ప్రశ్నన్యూస్)** బిహెచ్ఈఎల్ సెయింట్ ఆన్స్ ప్రైమరీ స్కూల్లో స్కూల్ కెప్టెన్ ఇతర విభాగాల కెప్టెన్ల ఎన్నికలు ప్రిన్సిపల్ హవీలా ఆధ్వర్యంలో జరిగాయి,ఈ ఎన్నికలను ఉద్దేశించి ప్రిన్సిపల్ మాట్లాడుతూ పిల్లలకు చదువు ఆటపాటలతో పాటు నాయకత్వ లక్షణాలు విద్యార్థి దశనుండే అవలంబిచడం వలన భవిష్యత్తులో విద్యార్థుల ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి ఎంతో ఆత్మస్థైర్యాన్ని నింపుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని పిల్లలకు సందేశాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఫాదర్ అంబ్రోస్ బిక్. స్కూల్ టీచర్స్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పోలవరంలో చేపల వేటపై నిషేధం



పోలవరం ( ప్రశ్న న్యూస్) పోలవరంలో గోదావరి ఉద్ధృతంగా ప్రవహించడంతో కొద్దిరోజుల క్రితం పాపికొండలు విహారయాత్ర నిలిపివేసినట్లు పర్యాటక శాఖ ప్రకటించిన విషయం తెలిసిందే రెండు రోజులనుంచి పోలవరం పురుషోత్తపట్నం ఫెర్రీరేవు లాంచీ సర్వీసును కూడా నిలిపివేశారు తాజాగా చేపల వేటకు వెళ్లే బోట్లను పాత పోలవరం పోలీస్ చెక్ పోస్ట్ వద్ద నిలిపివేశారు

## పోలవరం కాపర్ డ్యాంపై గుంతలు పూడ్చివేత



పోలవరం (ప్రశ్న న్యూస్) కాపర్ టైమ్ పై గుంతలు పూడ్చీవేత ఇటీవల విదేశీ నిపుణుల బృందం పోలవరం ప్రాజెక్ట్ పరిశీలనకు వచ్చిన నేపథ్యంలో ఎగువ కాపర్ డ్యాం పై మూడు చోట్ల బోరింగ్ పైపులు దింపి మట్టి నమూనాలు సేకరించారు వాటి ఆధారంగానే నిపుణులు నీ వేదిక రూపొందించారు ప్రస్తుతం వరదల కారణంగా నమూనాలు సేకరించిన ప్రాంతంలో పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ సి ఈ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో గుంతల పూడ్చివేత కార్యక్రమం నిర్వహించారు

## వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్ : కేవి రంగాకిరణ్



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటి సారి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ వికసిత భారత్ లక్ష్యంగా ఉందని బీజేపీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కేవి రంగాకిరణ్ అన్నారు. భారత దేశాన్ని ప్రపంచంలో మూడో ఆర్థిక వ్యవస్థగా నిలిపేందుకు అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా బడ్జెట్ లో కేటాయింపులు చేయడం జరిగిందని రంగాకిరణ్ తెలిపారు. ఈ బడ్జెట్ లో ముద్ర రుణాల పరిమితిని 10 లక్షల నుండి 20 లక్షల వరకు పెంచడం జరిగిందని, నూతనంగా ఉద్యోగాల్లో చేరే యువతకు కేంద్ర ప్రభుత్వం 15వేల ప్రోత్సాహకం అందించడం కోసం నిధులు బడ్జెట్ లో కేటాయించడమే కాకుండా మౌలిక సదుపాయాల కల్పన, ఉపాధి, నైపుణ్యం, సమగ్ర వనరుల అభివృద్ధి, పట్టణ అభివృద్ధి వంటి రంగాలకు భారీగా నిధులు కేటాయించారని ఆయన హర్షం వ్యక్తం చేశారు. నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నరేంద్ర మోదీ ప్రభుత్వం పని చేస్తుందని అని తెలిపారు. అదే విధంగా భారీగా ప్రధాన మంత్రి అవాస యోజన ద్వారా ఇండ్లు, గ్రామీణ సడక్ యోజన ద్వారా గ్రామాల్లో రోడ్లు నిర్మాణం కోసం నిధులు కేటాయించారని ఆయన తెలిపారు.

## జిజిహెచ్ ను సందర్శించిన ప్రత్యేక కేంద్ర బృందం



**నిజామాబాద్(ప్రశ్న న్యూస్)** జిజిహెచ్ నిజామాబాద్ లో జరిగిన మీడియా సమావేశంలో డాక్టర్ ప్రతిమ రాజ్ సూపరింటెండెంట్ మాట్లాడుతూ న్యూఢిల్లీ నుండి ప్రభుత్వ ఆసుపత్రులలో గాలి ద్వారా సంక్రమించే వ్యాధుల నియంత్రణ బృందం వచ్చారని తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రతిమ రాజ్ మాట్లాడుతూ గాలి ద్వారా సంక్రమించే వ్యాధులలో ప్రధానంగా క్షయ(టి.బి) ముఖ్యమైనదని, ఇది దగ్గు, జలుబు ద్వారా మాత్రమే కాకుండా అంతర్గత అవయవాల తీవ్రతను బట్టి రావచ్చునని అలాగే రాత్రిపూట చెమటలు, జ్వరం, దీర్ఘకాలిక దగ్గు, ఆకలి మందగించడం, నిద్రలేమి, బరువు తగ్గడం ఇలాంటి లక్షణాలను కలిగి ఉన్నప్పుడు కూడా క్షయవ్యాధి రావచ్చునని అలాంటి సందర్భంలో పరీక్షలు చేయించుకొని నిర్ధారణ చేసుకోవాలని తెలియజేశారు. అంతేకాకుండా క్షయ వ్యాధి ఉన్నవారిలో డ్రగ్ రెసిస్టెన్సీ కారణంగా మళ్లీ పునరావృతం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా వీటన్నింటికీ ఆసుపత్రిలో చికిత్స ఉంటుందని ప్రజలు సరైన అవగాహనతో చికిత్సను చేయించుకోగలరని తెలిపారు. కేంద్రం నుంచి వచ్చిన డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 185 క్షయ వ్యాధి నిర్మూలన కేంద్రాలలో నిజామాబాద్ ఒకటని, అందుకే ఇక్కడికి రావడం జరిగిందని తెలిపారు. నిజామాబాద్ జి జి హెచ్ లో క్షయ వ్యాధి నిర్మూలన పై తగిన చర్యల పైన సమీక్ష నిర్వహించామని తెలిపారు, డాక్టర్ ప్రతిమ రాజ్ అన్ని రకాల నియంత్రణ చర్యలను పాటిస్తున్నట్లు , ముఖ్యంగా సిబ్బందికి వ్యాక్సినేషన్ ఏర్పాటు చేయడం, ప్రతి వారం హెచ్ ఐ సి సి (హాస్పిటల్ ఇన్ఫెక్షన్ కంట్రోల్ కమిటీ) ద్వారా సమీక్షలు నిర్వహించడం అభినందనీయం, జిజిహెచ్ కి విచ్చేస్తున్న రోగులకు క్షయ(టి.బి) పై అవగాహన కల్పించే విధంగా సూచనలను ఏర్పాటు చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కేంద్ర బృందం సభ్యులు డాక్టర్ పార్థసారథి, డాక్టర్ భరత్ కుమార్, ప్రమోద్ రెడ్డి ,జిజిహెచ్ ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో నిషేధిత మందులు పట్టివేత



సికింద్రాబాద్, (ప్రశ్న న్యూస్) రైల్వే స్టేషన్ 10వ ప్లాట్ ఫారం వెనుక వైపున ఉన్న మేడికల్ షాప్ లో డ్రగ్స్ కంట్రోల్ అధికారుల ఆకస్మిక తనిఖీలు చేసారు. ఈ తనిఖీల్లో జన్ ఔషది కేంద్రంలో నిషేధిత డ్రగ్స్ గుర్తించినట్లు డ్రగ్స్ కంట్రోల్ అధికారులు పత్రికా ప్రకటన విడుదల చేశారు. 2018లో ప్రభుత్వం నిషేధించిన ఆఫ్లక్ససిన్, ఆర్నిడజోల్ సస్పెన్షన్ మందులు అమ్ముతున్నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు.పెద్ద మొత్తంలో స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. వీటిని వాడడం చాలా ప్రమాదకరమని, ప్రానాంతకమైనవని చెప్పారు. ఈ తనిఖీల్లో సికింద్రాబాద్, మలక్ పేట్, ముషీరాబాద్, బేగంపేట్ డ్రగ్స్ ఇన్స్ పెక్టర్లు బీ గోవింద్, జీ అనిల్, పీ రేణుకా, ఎం సురేంద్ర నాథ్ పాల్గొన్నారు.



## సంపాదకీయం

# సంక్షేమ బడ్జెట్....

మొన్న జరిగిన ఎన్నికల ప్రభావమో... ఏమో కానీ ఈ సారి మోడీ బడ్జెట్ సంక్షేమానికే ప్రాధాన్యం ఇచ్చారు. ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలకు పెద్ద పీట వేశారు. ఎన్డీయే 3.0 కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామ్యంగా ఉన్న ఏపీ, బీహార్‌లకు కేంద్ర బడ్జెట్‌లోఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరాల జల్లు కురిపించారు. ఏపీలో రాజధాని అమరావతికి ప్రత్యేక ఆర్థిక సాయం ప్రకటించారు. అలాగే, నితీశ్ కుమార్ నేతృత్వంలోని బీహార్‌కు పలు అభివృద్ధి, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రకటించారు. అయితే, బీహార్‌కు ప్రత్యేక హోదా ప్రకటించాలన్న డిమాండ్‌ను మాత్రం కేంద్ర ప్రభుత్వం తిరస్కరించింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈసారి 9 ప్రాధాన్య అంశాల ఆధారంగా బడ్జెట్ ప్రవేశపెట్టారు. వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, యువతకు ఉద్యోగ కల్పన - నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం, ఇంధన భద్రత, పట్టణాభివృద్ధి, మౌలిక రంగం, పరిశోధన - ఆవిష్కరణలు, తయారీ - సేవలు, భవిష్యత్ సంస్కరణలు వంటి అంశాలను బడ్జెట్‌లో ప్రస్తావించారు. ఈ ప్రాధామ్యాలపై భవిష్యత్ బడ్జెట్స్ కూడా ఆధారపడి ఉంటాయని తెలిపారు. వీటిలో సూక్ష్మ, చిన్న, మధ్య తరగతి పరిశ్రమలు, మధ్య తరగతి రంగాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఎక్కువగా మహిళలు, రైతులు, పేదలు, యువతకు మేలు చేకూర్చేలా బడ్జెట్‌లో కేటాయింపులు చేశారు.రాబోయే ఐదేళ్లలో రూ.2 లక్షల కోట్లతో 4.1 కోట్ల మంది యువతకు ప్రయోజనం చేకూర్చే పథకాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారిస్తుందని నిర్మలమ్మ తెలిపారు. అలాగే, 20 లక్షల మందికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేలా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్స్ అభివృద్ధి చేస్తామని చెప్పారు. భారతీయ విద్యా సంస్థల్లో ఉన్నత విద్య అభ్యసించే విద్యార్థులకు రూ.10 లక్షల వరకూ విద్యా రుణాలు ఇస్తామని అన్నారు. ఈసారి బడ్జెట్‌లో విద్య, నైపుణ్యాభివృద్ధి కోసం అధికంగా నిధులు కేటాయించారు. ఉద్యోగాల కల్పన, నైపుణ్యాభివృద్ధికి రెండో ప్రాధాన్యత ఇస్తున్నామని.. ఇందు కోసం రూ.1.48 లక్షల కోట్లు ఖర్చు చేస్తామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. బడ్జెట్‌లో వ్యవసాయం, మహిళ, మౌలిక సదుపాయాల కల్పన కోసం నిర్మలమ్మ ఎక్కువగా ఫోకస్ పెట్టారు. వచ్చే రెండేళ్లలో కోటి మంది రైతులను సేంద్రీయ వ్యవసాయం దిశగా ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. కూరగాయల ఉత్పత్తి పెద్దఎత్తున చేపట్టేలా క్లస్టర్లను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. 5 రాష్ట్రాల్లో కిసాన్ క్రెడిట్ కార్డులు అందిస్తామన్నారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాల అభివృద్ధికి రూ.1.5 లక్షల కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. అలాగే, మహిళలు, బాలికల కోసం రూ.3 లక్షల కోట్లతో పథకాలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు. మౌలిక సదుపాయాల కల్పనకు రూ.11.11 లక్షల కోట్లు కేటాయించారు.వచ్చే ఆర్థిక సంవత్సరానికి బీహార్‌లో వివిద ప్రాజెక్టుల కోసం రూ.26 వేల కోట్లు కేటాయించారు. అక్కడ ఎయిర్ పోర్టులు, విమానాశ్రయాలు, వైద్య కళాశాలలు, క్రీడా మౌలిక సదుపాయాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వంలో కీలకంగా ఉన్న ఏపీకి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలమ్మ ఈసారి బడ్జెట్‌లో వరాల జల్లు కురిపించారు. విభజన తర్వాత ఆర్థికంగా నష్టపోయిన రాష్ట్రానికి ఆర్థిక సాయం ప్రకటించి చేయూత అందించారు. రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం ప్రకటించారు. అవసరాన్ని బట్టి భవిష్యత్తులో మరిన్ని అదనపు నిధులు ఇస్తామని స్పష్టం చేశారు. అలాగే, పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి పూర్తిగా సాయం చేస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, రైతులకు పోలవరం జీవనాడి అని.. భారత ఆహార భద్రతకు పోలవరం ఎంతో కీలకమైనదని చెప్పారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం వెంటనే జరిగేలా చూస్తామన్నారు.ఏపీలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వనున్నట్లు నిర్మలమ్మ తెలిపారు. రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు కేటాయిస్తామన్నారు. అలాగే, విభజన చట్టం ప్రకారం పారిశ్రామికాభివృద్ధికి సహకారం అందిస్తామని అన్నారు. హైదరాబాద్ - బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి కూడా ప్రత్యేక నిధులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు నీళ్లు, విద్యుత్, రోడ్లు, హైవేల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని స్పష్టం చేశారు. విశాఖ - చెన్నై పారిశ్రామిక కారిడార్‌లోని నోడ్‌లకు ప్రత్యేక సాయం చేస్తామన్నారు. అలాగే, రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని వెల్లడించారు.

## నేడు నవయుగ కవి చక్రవర్తి

# 'పద్మభూషణ్ ' గుఱ్ఱం జాషువా

### - నేడు ఆయన వర్ధంతి

ఒక అంటరాని వాడు,పవిత్రమైన హిందూ గ్రంథాలు ,కావ్యాలు చదువుతున్నాడని ఇటు హిందూ ఛాందసులు కన్నెర్రజేస్తే, క్రైస్తవుడైవుండి హిందూ నాటకాలు రాసి హిందూమతప్రచారానికి తోడ్పడుతున్నాడని క్రైస్తవ మతాధిపతుల ఆగ్రహానికి గురైన జాషువా 1895 సెప్టెంబరు 28 న, గుంటూరు జిల్లా వినుకొండలో జన్మించారు.తండ్రి వీరయ్యది యాదవ కులం,తల్లి లింగమ్మ క్రైస్తవ మతస్థురాలు. ఒక వంక దారిద్ర్యం, మరోవంక కుల మత పోటు. బాల్యంనుంచే జాషువా ఎన్నో అవమానాల్ని,అవహేళనల్ని,ఛీత్కారాలను ఎదుర్కొన్నారు. చిన్నతనం నుంచే తిరగబడే తత్త్వంతో వీటన్నింటినీ అధిగమించిన జాషువా, విద్యార్థి దశనుంచే వ్యంగచిత్రాలు గీయడం, గొల్లసుద్దులు పాడుకోవడం,ఇలా లలిత కళల పట్ల ఆసక్తి పెంచుకోవడం ప్రారంభించారు. దీపాల పిచ్చయ్యశాస్త్రి, జూపూడి హనుమచ్ఛాస్త్రి వంటి కొందరు జాషువా ఉన్నతికి తోడ్పడితే, మరికొందరు జాషువాను కులంపేరుతో తీవ్రంగా అవమానించారు.జీవితంలో ఎన్నోసార్లు, ఎన్నోచోట్ల జాషువా కవిత్వం విని ఆనందించిన వారు, కరతాళ ధ్వనులతో తమ హర్షాన్నిప్రకటించిన వారు, అతని కులం తెలుసుకొని అవమానించారని, జాషువా ఆవేదన పడినా,నిరుత్సాహంతో క్రుంగిపోక "కళకు కులమతాలున్నాయా?" అని ప్రశ్నిస్తూ, వాటిని ఆత్మస్థైర్యంతో ఎదుర్కొని గొప్పకవిగా ఖ్యాతిని పొందారు."విశ్వనరుడ నేను" అని సామాజిక వాస్తవికతను నిర్భయంగా చాటారు. భారతవీరుడు'అనే పద్యకావ్యాన్ని,'రుక్మిణీకళ్యాణం'అనేనాటకాన్ని, ఇక...ఫిరదౌసి, గబ్బిలం, నేతాజీ, బాపూజీ,,క్రీస్తు చరిత్ర,ముంతాజ్ మహల్(ఈ కావ్యాన్ని తాను అమితంగా ప్రేమించిన తన తల్లికి అంకితం ఇచ్చారు),శ్మశానవాటిక వంటి ఖండకావ్యాలు ఎన్నో రాసారు. మరెన్నో కవితా ఖండికలు అలనాటి ప్రముఖ సాహిత్య మాసపత్రిక 'భారతి 'లో వెలువరించారు. కవితావిశారద, కవికోకిల, కవిదిగ్గజ, నవయుగ కవిచక్రవర్తి, మధుర శ్రీనాథ లాంటి బిరుదులను సాహితీ ప్రియులు ప్రదానం చేస్తే,ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, కేంద్ర సాహిత్య అకాడమీ, అవార్డులతో సత్కరించాయి.వీటన్నిటికీ మకుటాయమానంగా భారత ప్రభుత్వం 'పద్మభూషణ్ 'అవార్డుతో విశిష్ట పురస్కారాన్ని అందజేసింది.

"రాజు మరణించె, నొక తార రాలిపోయె
కవియు మరణించె ,నొక తార గగనమెక్కె
రాజు జీవించే ఱాతి విగ్రహములందు
సుకవి జీవించె ప్రజల నాలుకల యందు"

అన్న జాషువా, ఆణిముత్యాల్లాంటి రచనలను తెలుగుజాతికి అందించిన జాషువా , 1971 జులై 24 న



గుంటూరులో కీర్తిశేషులయ్యారు.

# అపర భగీరధుడు సర్ ఆర్థర్ కాటన్

### - నేడు ఆయన వర్ధంతి

మానవ జాతి వికాసానికి సృష్టి అందించిన వరప్రసాదమే సర్ ఆర్థ్ కాటన్. మదరాసు రాష్ట్రంలో వారు అమలు చేసిన నీటి పారుదల పనులు అద్వితీయమైన విజయాలు సాధించాయి. సర్ ఆర్థర్ కాటన్ దూరదృష్టి, సునిశిత మేధాశక్తి అమోఘం, అద్వితీయం. దక్షిణ భారతావనిలో ఎన్నో నీటి పారుదల రూపకల్పన చేసిన అన్న దాత సర్ ఆర్థర్ కాటన్ ను ప్రభుత్వం సముచితంగా అనేక బిరుదులతో సన్మానించింది.1803 మే 15వ తేది కాటన్ జన్మించారు. కుటుంబంలో అందరికంటే తల్లి వ్యక్తిత్వ ప్రభావం ఆయనపై పడింది. కాటన్ చిన్నతనం నుంచి మనో వికాసానికి సాహసానికి, ధైర్యానికి, దీక్షకు మారుపేరు. తల్లి ఇచ్చిన శిక్షణ కాటన్ కి ఎంతో ఉపక రించింది. 15 ఏళ్ళ ప్రాయంలో ఇండియాకు వెళ్ళడానికి స్కాలర్ షిప్ పొందారు. 1819 సంవత్సరానికి ఆర్థర్ కాటన్ జాగ్రత్తగా చదువుకొని మంచి క్రమశిక్షణతో మెలిగి అది స్కాంబి లో చక్కగా విద్యనభ్యసించి ఏ పరీక్షకు హాజరు కాకుండానే రాయల్ ఇంజనీర్ సర్టిఫికేట్ ఆధారంగా ఉద్యోగం సంపాదించారు. 1821 లో 18 సంవత్సర ప్రాయంలో ఇండియాలో ఉద్యోగంలో నియమింపబడ్డారు. 1822 సంవత్సరంలో అనేక జిల్లాల్లోని చెరువు మరమత్తు పనులను పర్యవేక్షించే పనిని అప్పగించారు. 1824 సం?? వరకు ఈవిధంగా పనిచేసి మద్రాసు దక్షిణాన కొన్ని మైళ్ళ దూరంతో వున్న మిలిటరీ స్థావరమైన థామస్ మౌంట్ దగ్గర భవనాలు నిర్మించడానికి నియమించబడిరి. ఎనిమిదేళ్ళ సర్వీసు అయిన తర్వాత కెప్టెన్ ర్యాంక్ కు ఎదగారు. ఆయల కృషి వల్ల తంజావూరు జిల్లాలోని అనే నిర్మాణపు పనులు పూర్తి అయి రాష్టంతో సంపన్న జిల్లా గా మారింది.1828 - 29 సం. లలో అనేక ప్రణాళికలకు రూపకల్పన చేశారు. తరువాత అనారోగ్య కారణాలవల్ల ఇంగ్లాండు తిరిగి వెళ్ళనలసి వచ్చింది.



1832 లో తిరిగి ఉద్యోగంలో ప్రవేశించారు. శక్తికి మించిన శ్రమ చేయడం వల్ల తరచు అనారోగ్యానికి గురయ్యేవారు. ఈసారి ఆస్ట్రేలియాకు వెళ్ళవలసి వచ్చింది. అక్కడ వుండగా ఒక ధనవంతుని కుమార్తె ఎలిజబెత్ ని ప్రేమించి వివాహమాడారి. 1841 సం?? లో అక్టోబరు 10వ తేదీన వీరి వివాహం జరిగింది. తరువాత తిరిగి టాస్మోనియా వెళ్ళారు. ఆ సమయంలో రాజమండ్రి జిల్లా పరిస్తితి అద్వాహ్నంగా ఉండేది. గోదావరి తో పారే నీటిని వినియోగించి ఆ భూములను సస్యశ్యామలం చేయటం జరిగింది. అప్పటినుంచీ రాజమండ్రి జిల్లా గోదావరి జిల్లా గా పేరు గాంచింది. గోదావరి నదిపై 12 లక్షల ఎకరాల సాగుకు ఉపయోగపడే ఒక ఆనకట్ట నిర్మించబడింది. ఈ ఆనకట నిర్మాణం ద్వారా ఆయన కన్న కలలు నిజమయ్యాయి. కాల్వలు తరువాత కాల్వలు, పిల్లకాత్వతు, పంట కాల్వలు త్రవ్వడం జరిగింది. 1841 నుండి 45 సం??లు నీటి పారుదల పధకాల అమలుకై ఆయన నిర్విరామ కృషి చేశారు. 1881 వ సం??లో ప్రచురించిన "వీలున్నచోట నీటి పారుదలకు కాల్వలను ఏర్పాటు చేయాలి. వర్షపు నీరు, బావి నీరు, ఇతర విధానాల ద్వారా లభించే నీటి కన్నా భూమిని సారవంతం చేసే ఎరువు గల్గిన నీటుని పొలాలలకు కాల్వుల దారా పారించవచ్చును. "ఒక చోటినుండి ఇంకొక చోటికి ఉత్పత్తులను కారు చౌక ఎగుమతి చేయడానికి నీటి కంటే మరొక ఉత్తమ సాధనం లేదు. ఆ కారణంగా నీటి పారుదల కాల్వలను స్టీమ్ బోట్ లు తిరగడానికి వాలుగా నౌకాయాన సౌకర్యాలు కల్పించారు. ధవళేశ్వరం ఆలకట్ట నిర్మాణంలో సర్ ఆర్థర్ కాటన్ చూపిన ప్రతి భాపాటవాలు నేటికి మరువలేనివి. ఈ బ్యారేజి నిర్మాణం వల్ల గోదావరి డెల్టాలో 13,75,000 టన్నులు, ధాన్యము, 16,38,000 చెరుకు, 34,000 టన్నుల పప్పు ధాన్యము, చిరుధాన్యాలు ఉత్పత్తి ఆవుతున్నాయి. ఈ వ్యారేజి నిఢిని 3.6. కి.మీ. దేశంతో కెల్ల అతి పెద్దదైల ధవళేశ్వరం బ్యారేజి సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజిగా పిలువ బడుతున్నది. ఇండియాలో పబ్లిక్ వర్క్స్ అనే పుస్తకాన్ని కూడా ఆయన రాసారు. మానవ జాతి మహోదయానికి ఇంజనీరుగా రచయితగా ఆలోచలా పరులుగా శ్రీ కాటన్ చేసిన కృషి చిరస్మరణీయమైంది. ఆయన పేదరిక నిర్మూలనకు కరువు నివారణకు అనేక నీటి పధకాలు అమలు చేసి చరిత్ర ప్రసిద్ధుడైయాడు. ఎన్ని పనులు చేసినా ఆయన సామాన్యుడే. ధర్మాన్ని నిర్వర్తించాడు. అభివృద్ధే ఆయన ఆదర్శం. అందుకే ఆయనను అన్నదాతగా పిలిచేవారు. ప్రజల హృదయాలలో శాశ్విత స్థానాన్ని ఏర్పరచుకొని 1899 జులై 24వ తేది పరమపదించారు.

# 500 ఎకరాల్లో ప్రపంచంలోనే అతిపెద్ద గుడి

ప్రపంచంలోనే అన్నింటికన్నా పెద్ద హిందూ దేవాలయం "ఆంగ్ కోర్ వాట్" కాంబోడియాలో ఉంది. రకరకాల వలసలలో భాగంగా అక్కడ కొన్ని సంవత్సరాల పాటు హిందూ రాజుల పాలన కూడా సాగింది. ఆ టైంలోనే 'ఖ్మేర్' వంశానికి చెందిన 'రెండవ సూర్య వర్మ' అనే రాజు ఈ ఆలయాన్ని కట్టాడట. ఆ తర్వాత బౌద్ధ మతం పెరిగిపోవటంతో అక్కడ బౌద్ధారామాలు, ఆలయాలు వచ్చాయి. అసలు అంటేనే దేవాలయాల నగరం అని అర్థం. కులేన్ పర్వతాల కింద కట్టిన ఈ దేవాలయం ప్రపంచంలోనే అతిపెద్ద హిందూ దేవాలయంగా చెప్తారు. అయితే ఇప్పుడు ఇది బౌద్ధ దేవాలయం. మొదట్లో లోకల్స్ అయిన గిరిజన రాజులే ఉన్నా తర్వాత చైనా, భారత దేశం నుంచి వలస వెళ్లిన రాజులు ఆ దేశాన్ని ఆక్రమించారు. క్రీస్తు శకం 1113 సంవత్సరం నుంచి 1150 సంవత్సరాల మధ్య దీనిని కట్టారు అని హిస్టారియన్లు చెబుతున్నారు.



500 ఎకరాల్లో 213 అడుగుల ఎత్తుయిన ప్రధాన



గోపురం, ఆలయం చుట్టూ 650 అడుగుల వెడల్పు 13 అడుగుల లోతు ఉన్న కందకం ఉంది. ఇంత పెద్ద గుడి మన దేశంలో కూడా ఎక్కడా లేదు. కులేన్ కొండలతో, అడవిలో ఉండే ఈ ఆలయం ఇప్పటికీ టూరిస్టులని ఆకర్షిస్తోంది. నిజానికి ఇది విష్ణుమూర్తి కోసం కట్టిన గుడి. పెద్ద విష్ణుమూర్తి విగ్రహం ఇప్పటికీ ఉంది. అయితే ఖ్మేర్ వంశంలో తరవాత వచ్చిన రాజులు బౌద్ధాన్ని పాటించారు. ఆ టైంలో ఆ గుడిని బౌద్ధారామంగా మార్చారు. మార్చటం అంటే గుడిలో దేన్నీ కదపకుండా బుద్ధుడి, బోధిసత్వుని బొమ్మలని తెచ్చి పెట్టారు తప్ప, గుడిని ఏమాత్రం పాడు చేయలేదు. ఇదంతా 14వ శతాబ్దంలో జరిగింది. తర్వాత యూరోపియన్ల వలసలు కూడా పెరిగి కాంబోడియన్ కల్చర్ లో చాలా మార్పులొచ్చాయి.'ఫునమ్ ఫెన్' - కంబోడియా రాజధాని. ఇక్కడి కరెన్సీ కంబోడియన్ రియాల్స్ కానీ కంబోడియాలోని లావాదేవీలన్నీ అమెరికన్ డాలర్లలోనే జరుగుతాయి. లోకల్ కరెన్సీ వాడకం చాలా తక్కువ. అధికారిక భాష 'ఖ్మేర్'. కంబోడియా దేశ అధికార మతం బౌద్ధం. ఆ దేశపు పాపులేషన్‌లో 95% మంది ఇదే మతాన్ని పాటిస్తారు. వియత్నాం, చైనా మూలాలు ఉన్న ప్రజలతో సహా ఇక్కడ 30 రకాల గిరిజన జాతుల ప్రజలు ఉంటారు. ఇప్పటికీ రాచరిక విధానం అమల్లో ఉన్న దేశం ఇది.

**ఎలా వెళ్లాలి :** ఇక్కడికి వెళ్లటానికి మరీ ఎక్కువ ఖర్చు కాదు. 20,000 నుంచి 30 వేల మధ్యలో కొన్ని ట్రావెల్ ఏజెన్సీలు ఆంగ్ కోర్ వాట్ టూర్ ఏర్పాటు చేస్తున్నాయి. అయితే ఆంగ్ కోర్ వాట్ టెంపుల్ మాత్రమే కాకుండా చుట్టు పక్కల ఉన్న దేవాలయాలు కూడా ఆ టూర్ ప్యాకేజ్‌లో భాగంగా ఉన్నాయో లేదో చూసుకోవాలి. ట్రావెల్ ఏజెన్సీలతో కాకుండా సొంతంగా వెళ్లాలి అనుకుంటే%ొా% ముంబై, ఢిల్లీ నుంచి సియామ్‌రీప్ సిటీకి ఫ్లైట్స్ ఉన్నాయి. సియామ్‌రీప్ ప్రాంతమంతా దేవాలయాలు, బౌద్ధారామాలు వేలల్లో ఉంటాయి. అవన్నీ చూడాల్సినవే. సియామ్‌రీప్ చేరుకున్న తర్వాత అక్కడే లోకల్ టూర్ గైడ్స్, ట్రావెల్స్ లో ప్యాకేజ్ తీసుకోవచ్చు. లేదంటే వెహికల్స్ అద్దెకు తీసుకొని కూడా తిరగొచ్చు.

# మంథనిలోని వంద పడకల

# ఆసుపత్రికి మోక్షం ఎప్పుడు?

**- మంత్రి శ్రీధర్ బాబు హయాంలో వంద పడకల ఆసుపత్రి రూపుదిద్దుకునేనా ?**

**- పేద ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి వచ్చేనా?**



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రికి వంద పడకల సాంక్షన్ అయ్యి ఎప్పుడు మోక్షం వస్తుంది .గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 50 పడకల ఆసుపత్రి సాంక్షన్ అయ్యి సాంకేతిక రాజకీయ కారణాలవల్ల నిలిపివేశారు. కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ప్రజలకు ఉచిత వైద్య సేవలో భాగంగా మంథని ప్రాంతంలో వంద పడకల ప్రాంతీయ ఆసుపత్రి నెలకొల్పి పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడానికి అహర్నిశలు డాక్టర్లు నర్సులు ల్యాబ్ టెక్నీషియన్స్ ఫార్మసిస్టులు అనేక వైద్య సహాయకులతోనే సేవలు అందించవలసి ఉంటుంది. వర్షాకాలం సీజన్లో అనేక వ్యాధులు పొంచి ఉన్నాయి డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ డయేరియా సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతాయి. మంథని ఆసుపత్రిలో సరిపడా వైద్యులు లేక అరకొర వైద్యులతో నెట్టుకు వస్తున్నారు. పేద ప్రజలు బ్రతకడానికి కష్టంగా ఉన్న సమయంలో తాము సంపాదించిన సంపాదనలో వైద్య ఖర్చుల కింద ఖర్చు పెడుతున్నారు. పేద ప్రజలు బతకడం ఎలా రోగిగ్రస్తులు జబ్బు నయం కోసం వస్తే అపరిశుభ్రంగా ఉంటే జబ్బు ఎక్కువ అవుతుంది పారిశుద్ధ్యం లోపించడం వల్ల అనారోగ్యం పాలవుతున్నారు. సమాజంలో వైద్యులను దేవుళ్ల లెక్క ప్రజలు ఆదరిస్తారు. వైద్య వృత్తి సేవా దృక్పథంతో వైద్యులు పేషంట్ల పైన ఆధార అభిమానాలతో వ్యవహరిస్తే సగం జబ్బు నయమవుతుంది. ఇట్టి ఆసుపత్రిలో సిబ్బంది సమయపాలన పాటించకుండా సర్వీస్ చేస్తున్నారు ప్రజలకు ఉచిత సేవ చేసే డాక్టర్లు సుదూర ప్రాంతాల నుంచి టైముకు అందకుండా పేషంట్లపై రుస రుసలాడుతున్నారు . సమాజంలో మార్పు తీసుకురావడానికి ఒక ఐడియా సమాజాన్ని మారుస్తుంది. ఒక మాత్ర ప్రాణాన్ని నిలబెడుతుంది. పేషెంట్లు ఉంటే డాక్టర్ సమయానికి రాదు ప్రభుత్వ డాక్టర్లుంటే పేషంట్లను సక్రమంగా చూడరనే భావన పేషంట్ల లోపల ఉంటుంది. ఇకనుండి అయినా వైద్యులు అపోహలను తొలగించాలంటే ధనార్జనే కాకుండా సేవా భావంతో ఉచిత వైద్య సేవలు చేయాలి. పూర్వకాలంలో ఒక వైద్యుడు శాస్త్రవేత్తగాను వైద్యుడుగాను చలామణి అయిన ధనుర్వంతరి , శుశ్రితుడు ,చరకుడు లను వైద్యులు గాను శాస్త్రవేత్తలుగాను చరిత్రలో నిలిచిపోయినారు. ఇప్పటికైనా మంథని గవర్నమెంట్ హాస్పటల్ తెలంగాణ రాష్ట్రంలోనే మంత్రి ప్రజలకు వైద్య సౌకర్యాల కొరకు ముందంజలో ఉంచాలని ప్రజలు రకరకాలుగా చర్చించుకుంటున్నారు. ఇకనుండి అయినా



వైద్యులు నర్సులు తదితర సిబ్బంది తను చేసే పనులలో మెలికలను తెలుసుకొనీ పేషెంట్లకు సేవ చేయాలి హాస్పటల్ లోని సిబ్బంది. మంత్రి శ్రీధర్ బాబు హయాంలో వంద పడకల ఆసుపత్రిగా రూపురేఖలు దిద్దుకోవాలని పేద ప్రజలకు మంచిగా వైద్య సేవలు చేసే భాగ్యం డాక్టర్లు కలిగించాలని శ్రీధర్ బాబుకు ప్రజలు తెలియజేస్తున్నారు జిల్లాలోని కలెక్టర్ డి ఎం హెచ్ ఓ ఆఫీసర్లు ప్రభుత్వ దవాఖానాలపై దృష్టి పెట్టాలని ఆస్పటల్ పరిశుభ్రంగా ఉంచాలని. పేద ప్రజలకు వైద్య సేవ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో జిల్లా బీజేపీ కార్యవర్గ సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది



**మంథని ( ప్రశ్న న్యూస్)** ముఖ్యంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ , పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ పాల్గొన్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్, పోడు భూములు, ధరణి, సింగరేణి, మంథని లో డంపింగ్ యార్డ్, ఇంటిగ్రేడ్ మార్కెట్, ఎన్ టి పి సి ఉద్యోగం ల కుంభ కోణం, జెన్ కో, నిరుద్యోగ సమస్య, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీ లను అమలు తదితర సమస్య పై రాజకీయ తీర్మానం చేసి నాయకులకు భవిష్యత్తు కార్యాచరణ వివరించారు,ప్రధాన ప్రతిపక్షంగా రాష్ట్రంలో ప్రజల సమస్యల పై బీజేపీ పార్టీ పోరాటం చేస్తుందని,ప్రజల కి పూర్తి స్థాయి లో న్యాయం చేసే పార్టీ గా బీజేపీకి మంచి గుర్తింపు కార్యకర్తలు తీసుకరావాలని, గత అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే బీజేపీ పార్టీ కి మరింత ఆదరణ పెరిగిందని దానికి పార్లమెంట్ ఎన్నికలు నిదర్శనం, జుట హామీల కాంగ్రెస్ ప్రభుత్వ నిజ స్వరూపం 7 నెలలో ప్రజలకు తెలిసింది, రైతుబంధు లేదని గ్యాస్ సబ్సిడీ లేదని ఫ్రీ కరెంట్ బిల్లు లేదని, 2500 మహిళకిస్తాన్ అన్నవి ఏమైనావని. చదువుకున్న పిల్లలకు స్కూటీ ఇస్తానని ఎగనామం పెట్టారని కౌలు రైతులకు ఇస్తానన్న హామీ అటుకెక్కిందని ఇలాంటి ఎన్నో మోసాలతో కాంగ్రెస్ గద్దెనెక్కిందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ సత్తా ఏంటో చూపించాలని అన్నారు, మంత్రి నియోజకవర్గం డాంప్ యార్డ్, లేకపోవడం సిగ్గుచేటు,మాత శిశు హాస్పిటల్ సురక్షత ప్రాంతంలో నిర్మించలని ప్రజలు కోరుతున్నారు . ఈకార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్



కొండపాక సత్య ప్రకాష్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పర్వతాలు , గోటిముక్కుల సురేష్ రెడ్డి ,హనుమంత్ గౌడ్, మాజీ జడ్పీటీసీ లు చల్ల నారాయణ రెడ్డి , కందుల సంధ్య రాణి , సీనియర్ రాష్ట్ర నాయకులు అరుముల్ల పోచం,క్యాతం వెంకటరమణ,అదిరెడ్డి , పోతన వేణి క్రాంతి, అన్ని నియోజకవర్గం ల కన్వీనర్ లు కో కన్వీనర్ లు, మండల అధ్యక్షులు, ఇంచార్జి లు,పాల్గొన్నారు.

## వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



**సిరికొండ( ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా సిరికొండ మండల కేంద్రంలోని అమ్మ ఆదర్శ పాఠశాలలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ఎంపీడీవో కార్యాలయంలోని సిబ్బంది నిర్వహిస్తున్న విధులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ప్రభుత్వ బాయ్స్ ఎస్టీ ఆశ్రమ పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన జిల్లా



కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వన మహోత్సవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పాఠశాలలోని మౌలిక వసతులను పర్యవేక్షించి ఉపాధ్యాయుల బోధన విధానాన్ని,వంటగదిని, డైనింగ్ హాల్ ను బియ్యం నిల్వ ఉంచిన గదిని,విద్యార్థులకు ఉచితంగా ఇస్తున్న యూనిఫామ్స్, బుక్స్, బ్యాగ్, షూ మొదలైన వాటి గురించి ప్రిన్సిపాల్ కల్పన ను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మౌలిక వసతుల గురించి ఉపాధ్యాయుల బోధన విధానాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విద్యార్థులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా హాస్టళ్లను ఎప్పటికప్పుడు విజిట్ చేస్తూ తగు జాగ్రత్తలు విద్యార్థులకు సూచించాలని ఆదేశించారు. అలాగే ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా పాలనలో భాగంగా గృహ జ్యోతి పథకం అమలు కానీ వారు దరఖాస్తులు చేసుకుంటున్నా వారి గురించి అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో పిడి సాయ గౌడ్, తాసిల్దార్ రవీందర్రావు, ఎంపీడీవో లక్ష్మీప్రసాద్, ఎఫ్ ఆర్ వో ఏం వి నాయక్, స్పెషల్ అధికారి నాగో రావు, మండల వైద్యాధికారి అరవింద్ పాఠశాలల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తి కింద లబ్ధిదారుల ఎంపిక పకడ్బందీగా చేపట్టాలి.

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- స్వశక్తి మహిళా సంఘాల రుణ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి
- ఎలిగేడు ఎంపిడిఓ కార్యాలయాన్ని సందర్శించి మహిళా శక్తి కార్యక్రమం పై సమీక్షించిన జిల్లా కలెక్టర్





మంథని ( ప్రశ్న న్యూస్) ప్రభుత్వం మహిళా శక్తి కింద చేపట్టిన వివిధ కార్యక్రమాలకు లబ్ధిదారులను పకడ్బందీగా ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎలిగేడు మండలం ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించారు. మహిళా శక్తి కార్యక్రమం, స్వశక్తి మహిళా సంఘాల రుణాలు వంటి పలు అంశాల పై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా బ్యాంకు లింకేజ్ రుణాలతో పాడి పశువుల యూనిట్ల పంపిణీ, పౌల్ట్రీ మొదలగు వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటు కోరకు లబ్దిదారుల ఎంపిక పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. మహిళా శక్తి కార్యక్రమం కింద ఎంపిక చేసిన లబ్ధిదారులు సంపూర్ణంగా అభివృద్ధి చెందాలని, ఈ దిశగా వ్యాపార ధోరణితో ఎదగాలని ఉత్సాహంగా ఉన్న మహిళా సంఘాలకు ప్రాధాన్యం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. స్వశక్తి మహిళా సంఘాల రుణాల లక్ష్యం సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. మహిళ సంఘాల ఎన్.పి.ఏ రికవరి పై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. మహిళా సంఘాలు బ్యాంకులకు రుణాలు చెల్లించే క్రమాన్ని అనుసరించి అందించే గ్రేడింగ్ సక్రమంగా అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం ఎలిగేడు తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి గడువు లోగా పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కే రవీందర్, డివిజనల్ పంచాయతీ అధికారి వేణుగోపాల్, ఎపిడి సత్యనారాయణ, ఎంపీడీవో వై భాస్కరరావు, తహసిల్దార్ స్వర్ణ, మండల పంచాయతీ అధికారి అనిల్ రెడ్డి, ఐకేపి ఎపిఎం సుధాకర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆంక్షలతో అన్నదాతను ఆగం చేస్తాండ్లు.

- రుణమాఫీ చెప్పి రైతులను నిండా ముంచిండ్లు
- గాంధీ పేరుతో దేశాన్ని నాశనం చేస్తున్న కాంగ్రెస్
- రైతులను ఆదుకున్న చరిత్ర బీఆర్ఎస్ సర్కార్‌దే

ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులందరికి రుణమాఫీ చేయాల మహాత్మాగాంధీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వినతి





మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మున్సిపల్ పరిధిలోని గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇస్తూ. ఎన్నికల సమయంలో రైతులందరికి రుణమాఫీ చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంక్షలు పెట్టి రైతులను ఆగం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మంగళవారం విన్నూత్న రీతిలో చెవ్విలో పువ్వులు పెట్టుకుని మంథని పట్టణంలోని జాతిపిత గాంధీ విగ్రహానికి ఆయన వినతిపత్రం అందజేశారు. ఆనాడు దేశ స్వాతంత్ర్యం కోసం హింసలేకుండా అహింసామార్గంలో శాంతియుతంగా పోరాటం చేసి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన గాంధీ పేరుతో పరిపాలన చేస్తున్న కాంగ్రెస్ ఆయన ఆశయాలకు తుంగలో తొక్కుతున్నారని అన్నారు. డిసెంబర్ 9న అర్హులైన ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించి ఈనాడు 567జీఓ తీసుకువచ్చి రైతుల నోట్లో మట్టి కొట్టే కుట్ర చేశారన్నారు. రైతుబంధు లేకుండా రైతుభరోసా పేరు చెప్పిన కాంగ్రెస్ సర్కార్ ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. రైతుల చెవ్వుల్లో పూలు పెట్టి రైతురుణమాఫీ చేశామని సంబరాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ కళ్లు తెరిపించాలని, గాంధీ ఆశయాలను చెప్పుకుంటున్న పాలకులు కళ్లు తెరువాలని మహాత్మాగాంధీకి వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. తాము రుణమాఫీ చేస్తామనగానే కేసీఆర్ లక్ష రుణమాఫీ చేస్తున్నాడని, తాము రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఇప్పుడే బ్యాంకులకు వెళ్లి రుణాలు తెచ్చుకోండని డిసెంబర్ 9న మాఫీ చేస్తామని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి రుణమాఫీలో ఆంక్షలు పెట్టి అనేక నిబంధనలను తెరపైకి తీసుకువచ్చారన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదుగేలా ప్రోత్సహిస్తున్నామని ఒక వైపు చెప్తూనే మరోవైపు మహిళా సంఘాల్లో ఉన్న మహిళా రైతులకు రుణమాఫీ వర్తించదని, పీఎం కిసాన్ సాయం పొందేవాళ్లకు అనర్హులంటూ ఆంక్షలు పెట్టారని ఆయన విమర్శించారు.పంటల సాగు మొదలై నాట్లు జరుగుతున్నా ఇప్పటికి రుణమాఫీ లేదు రైతుబంధు రైతుభరోసా లేదని ఆయన అన్నారు. గాంధీజీ తెల్ల టోపి ధరించి శాంతి మార్గాన్ని చూపిస్తే ఈనాడు కాంగ్రెస్సోళ్లు అదే తెల్లటోపిని ధరించి దేశాన్ని రాష్ట్రాన్ని, గ్రామాలను కొల్లగొడుతున్నారని ఆయన ఆరోపించారు. దేశ స్వాతంత్ర్యం కోసమే పెట్టిన కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్యం వచ్చాక అలాగే కొనసాగితే దేశం సర్వనాశనం అవుతుందని ఆనాడే గాంధీ చెప్పారని, ఆయన మాటలు పెడచెవిన పెట్టి కాంగ్రెస్ పార్టీని కొనసాగిస్తూ దేశాన్ని నాశనం చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రతి రైతును ఆదుకున్న చరిత్ర ఉందని, ఉచిత కరెంటు, పెట్టుబడి సాయం, రైతు బీమాలాంటి పథకాలను అమలు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే ఉందన్నారు. కానీ ఈనాడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను తప్పి పాలిస్తోందన్నారు.దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహాత్మగాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులకు మేలు ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని ఆయన ఈ సందర్బంగా డిమాండ్ చేశారు.

# 8 మంది బీజేపీ ఎంపీలుంటే రూ.8లు కూడా రాలేదు

## - బీహార్, ఏపీ బడ్జెట్‌లా ఉందంటూ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ నుంచి 8 మంది ఎంపీలను ఇచ్చినా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో తెలంగాణకు రూ.8 లు కూడా కేటాయించలేదని మాజీ మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అసహనం వ్యక్తం చేశారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మరోసారి మొండిచేయి చూపించారని బడ్జెట్‌లో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరమని అన్నారు. రాష్ట్రానికి భారీగా నిధులు కేటాయిస్తారని ఆశించామని కానీ దక్కింది మాత్రం శూన్యమని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇది కేంద్ర బడ్జెటా.? లేక బీహార్, ఏపీ బడ్జెటా.? అని చాలామంది అనుకుంటున్నట్లు చెప్పారు. 'రూ.48.21 లక్షల కోట్లతో కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టినా కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్ద పీట వేశారు. తెలంగాణకు మరోసారి గుండు సున్నానే దక్కింది. ములుగు వర్సిటీకి అదనపు నిధులు, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఊసే లేదు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుకు ఎన్నిసార్లు జాతీయ హోదా అడిగినా పట్టించుకోలేదు.' అంటూ కేటీఆర్ మండిపడ్డారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా స్పందించారు.

### - తెలంగాణ ప్రజలు ఆలోచించాలి

తెలంగాణ సీఎం, మంత్రులు ఢిల్లీ వెళ్లి అడిగినా కేంద్రం పట్టించుకోలేదని తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ వంటి జాతీయ పార్టీలకు 16 స్థానాలను ఇస్తే ఏం జరిగిందో తెలంగాణ ప్రజలు ఆలోచించాలని కేటీఆర్ అన్నారు. 16 స్థానాలున్న ఏపీ, 12 సీట్లున్న బీహార్‌కు కేంద్ర బడ్జెట్‌లో దక్కిన నిధులు చూసి ఆలోచించాలని ఎందుకు ప్రాంతీయ శక్తులను బలోపేతం చేసుకోవాలి మరోసారి ఈ బడ్జెట్ తెలియజేస్తుందని చెప్పారు. బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఒక్క మాట కూడా పార్లమెంట్‌లో మాట్లాడలేదని విమర్శించారు.

### ఏపీకి నిధులపై..

అయితే, కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి ఎక్కువ నిధులు కేటాయించినందుకు తమకు బాధ లేదని.. సోదర రాష్ట్రంగా వారికి వచ్చిన కేటాయింపులు, వారు బాగుండాలని కోరుకుంటున్నట్లు కేటీఆర్ అన్నారు. ఏపీ విభజన చట్టం పేరు చెప్పి తెలంగాణ డిమాండ్లు మాత్రం కేంద్రం పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. 'ఏపీ విభజనం చట్టం పేరు చెప్పి తెలంగాణ రాష్ట్ర డిమాండ్లను మాత్రం పట్టించుకోవడం లేదు. అమరావతి, పోలవరంతో పాటు పారిశ్రామిక అభివృద్ధికి నిధులు ఇస్తాం అన్నారు. ఏపీ ఇండస్ట్రియల్ కారిడార్లకు ప్రత్యేక నిధులు కేటాయిస్తామని చెప్పారు. ఏపీ, బీహార్‌కు మాత్రమే ఇచ్చి మిగిలిన రాష్ట్రాలను చిన్న చూపు చూడడం నిజంగా బాధాకరం.' అని కేటీఆర్ పేర్కొన్నారు.

### - ఎందుకింత నిర్లక్ష్యం.?

కేంద్ర బడ్జెట్‌లో కనీసం తెలంగాణ పదమే పలకలేదని బీజేపీ, కాంగ్రెస్ కలిసి తెలంగాణకు అన్యాయం చేశాయని మాజీ మంత్రి హరీష్ రావు ధ్వజమెత్తారు. ఏపీకి నిధులు కేటాయించడం సంతోషమేనని అయితే బడ్జెట్‌లో కనీసం తెలంగాణ ప్రస్తావన లేదని అన్నారు. 'తెలంగాణ ప్రజలంటే బీజేపీ, కేంద్రానికి ఎందుకింత నిర్లక్ష్యం.? పాలమూరు ఎత్తిపోతలకు జాతీయ హోదా ఇవ్వొచ్చు కదా.?. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ ప్రస్తావనే లేదు. తెలంగాణ నుంచి ఎన్నికైన 8 మంది బీజేపీ ఎంపీలు తెలంగాణకు నిధుల్లో వాటా తేవాలి.' అని హరీష్ రావు డిమాండ్ చేశారు.



# ఏ రూపంలో అయినా నిధులు నిధులే

## - ఇరవై ఏళ్ల తర్వాత ఏపీకి సూపర్ బడ్జెట్

**అమరావతి (ప్రశ్న న్యూస్)** కేంద్ర బడ్జెట్ ప్రకటన తర్వాత దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్, బీహార్ గురించి చర్చ జరుగుతోంది. ఈ రెండు రాష్ట్రాలకు ఎక్కువ నిధులు కేటాయించారని అంటున్నారు. బీహార్ గురించి పక్కన పెడితే ఈ బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేకమే. ఎన్నో సమస్యల్లో ఉన్న రాష్ట్రానికి ఊపిరి పోసేలా నిధుల కేటాయింపు ఉంది.

### - ఇరవై ఏళ్ల తర్వాత ప్రాధాన్యం

గత ఇరవై ఏళ్ల కాలంలో ఆంధ్రప్రదేశ్ అనే పదం కేంద్ర బడ్జెట్‌లో వినిపించేది కాదు. చివరికి రాష్ట్ర విభజన తర్వాత కూడా. ఎందుకిలా అంటే.. అది రాష్ట్రాల బడ్జెట్ కాదని కేంద్ర బడ్జెట్ అని వాదించేవారు. అయితే ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు ప్రత్యేకమైన కేటాయింపులు చేసేవారు. ఆ జాబితాలో ఎప్పుడూ లేదు. ఇప్పుడు ఎన్నికలు లేకపోయినా ఆంధ్రప్రదేశ్ పేరు మార్మోగిపోయింది. ఎప్పుడో వాజ్ పేయి హయాంలో చంద్రబాబు ఢిల్లీలో చక్రం తిప్పినప్పుడు ఏపీకి కేంద్ర నిధులు ఎక్కువగా వచ్చేవి. మళ్లీ ఇప్పుడే సాధ్యమయ్యాయి. కేంద్రంలో కీలక భాగస్వామిగా ఉన్న టీడీపీ పదవుల్ని త్యాగం చేసి అయినా సరే మంచి ప్యాకేజీని రాష్ట్రం కోసం సాధించగలిగిందని అనుకోవచ్చు.

### - అప్పో.. గ్రాంటో అమరావతికిభారీ నిధులు

దాదాపుగా ఊపిరి పోయిన అమరావతికి కేంద్రం నిధుల ఆక్సిజన్ ఇచ్చింది. అమరావతికి మళ్లీ ఎదగడానికి కేంద్రం నిధులు ప్రకటించింది. ఏకంగా పదిహేను వేల కోట్ల రూపాయలు సమకూరుస్తామని ప్రకటించిది. అయితే కేంద్ర నగదు బదిలీ చేయదని అప్పు ఇస్తుందని కొంత మంది వాదిస్తున్నారు. అది గ్రాంట్ అయినా, అప్పు అయినా నేరుగా అలోకేట్ చేసినా సరే అమరావతికి పదిహేను వేల కోట్ల అందబోతున్నాయి. ఏ రూపంలో ఇచ్చినా కేంద్రమే అత్యధికంగా తిరిగి చెల్లిస్తుంది. విభజన చట్టంలో భాగంగా సాయం చేస్తున్నామని నిర్మలా సీతారామన్ చాలా స్పష్టంగా చెప్పారు. అమరావతికి ఎప్పుడో పునాదులు పడ్డాయి. కాబట్టి అక్కడ్నుంచి నిర్మించడమే మిగిలింది. నిధుల సమస్య ఉండదు. ఇక అమరావతి పరుగులు పెట్టనుంది.





### - పోలవరం పూర్తికి సాయం

పోలవరం ప్రాజెక్టు జాతీయ ప్రాజెక్టు. నిధులన్నీ పూర్తిగా నాబార్డు ద్వారా రీఎంబర్స్ చేస్తారు. అయితే కొన్ని విషయాల్లో కేంద్రం సహకారం అవసరం. బడ్జెట్‌లో చెప్పిన దాని ప్రకారం పోలవరం వల్ల దేశానికి ఆహార భద్రత పోలవరం ప్రాజెక్టు వల్ల వస్తుంది. ఈ విషయంలో కేంద్రం పూర్తి స్థాయి సహకారం అందించబోతోంది. ఐదేళ్లుగా నిర్మాణం ఆగిపోవడం వల్ల పోలవరం ప్రాజెక్టుకు అనేక సమస్యలు వచ్చాయి. వాటన్నింటినీ క్లియర్ చేసి.. వరద తగ్గగానే నిర్మాణాలు ప్రారంభించేందుకు చంద్రబాబు సర్కార్ ప్రణాళికలు సిద్ధం చేసుకునే చాన్స్ ఉంది.

### - ఇండస్ట్రియల్ కారిడార్లకు మంచి రోజులు

హైదరాబాద్ - బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి కూడా ప్రత్యేక నిధులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు నీళ్లు, విద్యుత్, రోడ్లు, హైవేల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామన్నారు. ఈ రెండు కారిడార్లలో పారిశ్రామిక మౌలిక సదుపాయాలు కల్పిస్తే పారిశ్రామికంగా ఏపీ తిరుగులేని విధంగా ఎదిగే అవకాశం ఉంటుంది. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి సాయం చేస్తామని నిర్మలా సీతారామన్ చెప్పారు. విభజన చట్టంలో పొందుపరిచినట్లుగా వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ఆర్థిక సాయం అందించడం సహా రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని ప్రకటించారు.

ఎలా చూసినా గత ఇరవై ఏళ్ల కాలంలో బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ అనే ప్రస్తావనే వినిపించేది కాదు.కానీ ఈ సారి మారుమోగిపోయింది. ఇది ఏపీకి మంచి రోజులు తెచ్చిందని అనుకోవచ్చు.

# బడ్జెట్ కాదది.. ఎన్నికల మ్యానిఫెస్టో

## - వైఎస్ షర్మిల సెటైర్లు

**అమరావతి (ప్రశ్న న్యూస్)** కేంద్రం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన సాధారణ బడ్జెట్ పై దేశవ్యాప్తంగా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈసారి బడ్జెట్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఏపీ, బీహార్ లకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చి మిగతా రాష్ట్రాల్ని విస్మరించారన్న విమర్శలు వినిపించాయి. ఇందుకు తగినట్లుగానే ఎన్డీయే కూటమి పార్టీలైన టీడీపీ, జనసేన దీన్ని స్వాగతించాయి. అయితే కాంగ్రెస్ మాత్రం బడ్జెట్ పై విమర్శలు గుప్పించింది. ఇది బడ్జెట్ కాదని, ఎన్నికల మ్యానిఫెస్టో అని వైఎస్ షర్మిల తేల్చేశారు. ఏది పడితే అది చెప్పొచ్చని, ఏదైనా హామీ ఇవ్వొచ్చని సెటైర్లు వేశారు. బడ్జెట్ అంటే అంకెలు ఉండాలి, కాలపరిమితి ఉండాలని కానీ ఇది మ్యానిఫెస్టో అన్నారు. చంద్రబాబు లక్ష కోట్లు కావాలని అడిగారని, ఏపి కి దాదాపు 12 లక్షల కోట్లు కావాల్సి ఉందని షర్మిల తెలిపారు. కానీ బాబు అడిగింది కేవలం 1 లక్ష కోట్లు మాత్రమే అన్నారు. 5 ఏళ్లకు 5 లక్షల కోట్లు ఎలా సరిపోతాయో తెలియదన్నారు. బడ్జెట్ లో కేవలం రాజధానికి నిధులు ఇస్తామని చెప్పారని, పోలవరం మీద ఎన్నో కబుర్లు చెప్పారని షర్మిల ఆక్షేపించారు. లైఫ్ లైన్ అన్నారు.. ఫుడ్ సేఫ్టీ అన్నారు, ఇంత లైఫ్ లైన్ అయితే పోలవరానికి ఎన్ని నిధులు ఇచ్చారని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు కాస్ట్ ఎంతో తెలియదని, 12 వేల కోట్లు రీహాబిలిటేషన్ కి కావాలని షర్మిల గుర్తుచేశారు. ముఖ్యమైన ప్రాజెక్టు అయితే నిధులు ఎంత ఇస్తారు అని ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. ఓర్వకల్, కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్ కి ఎంత నిధులు ఇస్తారని అడిగారు. హామీలు ఇస్తే సరిపోతుందా ? 500 కోట్లు ఇస్తారా ? 5 వేల కోట్లు ఇస్తారా ? బడ్జెట్ అంటే అంకెలకు సంబంధించిన విషయం అంటూ షర్మిల విమర్శలు గుప్పించారు. కానీ ఈ బడ్జెట్ లో కబుర్లు మాత్రమే చెప్పారన్నారు. వెనకబడిన ప్రాంతాలకు గ్రాంట్స్ అన్నారని, ఎప్పుడు ? ఎంత అనేది క్లారిటీ లేదన్నారు. కనీసం బాబుకి అయినా క్లారిటీ ఉందా ? అని ప్రశ్నించారు. ఇది పూర్తిగా బీజేపీ మ్యానిఫెస్టో, అసలు మానేసి కొసరు అన్నట్లు ఉందన్నారు. ప్రత్యేక హోదా అనే అంశం ఊసే లేదని, విభజన హక్కులను గౌరవిస్తాం అన్నారని షర్మిల విమర్శించారు. విభజనలో మొదటి అంశం హోదా అని గుర్తుచేశారు. అసలు విషయం పక్కన పెట్టి,ఇతర విషయాలు ఇస్తాం అంటున్నారన్నారు. మోడీ తిరుపతి లో 10 ఏళ్లు హోదా అని మాట ఇచ్చారన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదు అంటే మాట తప్పినట్లా ? అని అడిగారు. పార్లమెంట్ వేదికగా ఇక హోదా లేదు అని నిరూపితమయ్యిందన్నారు. ప్రత్యేక ప్యాకేజీలు అంటున్నారు కానీ , హోదా మీద చెప్పడం లేదన్నారు. ఇచ్చిన హామీలు కూడా క్లారిటీ లేవని, బీహార్ కి హోదా లేదు అని చెప్పారని షర్మిల గుర్తుచేశారు. బీహార్ కి హోదా ఇస్తామని ఎవరు మాట ఇవ్వలేదన్నారు. బీహార్ కి హోదా అని పార్లమెంట్ లో హామీ ఇవ్వలేదని తెలిపారు. కానీ ఏపీ విభజన సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం 5 ఏళ్లు హోదా ఇస్తామని చెప్పిందన్నారు. హోదా నే ఏపి కి సంజీవని అన్నారు. హోదా వస్తేనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందన్నారు.



# ఓయూలో దివ్యాంగుల విద్యార్థుల నిరసన

## - ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్ ఫోటోలు దగ్ధం

**హైదరాబాద్** ఉస్మానియా యూనివర్సిటీలో దివ్యాంగుల విద్యార్థులు నిరసనకు దిగారు. దివ్యాంగల పై స్మిత సబర్వాల్ చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు. లేకపోతే, యెడల రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు ఉద్రిక్తం చేస్తాం, అవసరం ఐతే స్మితా సబర్వాల్ ఇంటిని ముట్టడించడానికి వెనుకాడమని అన్నారు. స్మిత సభర్వాల్ ఫోటోలు దగ్ధం చేసారు.

# 15 ఏళ్లు దాటిన స్థిరాస్తిని అమ్మినట్లయితే వచ్చిన లాభంలో 12.5 శాతం పన్ను

**న్యూఢిల్లీ :** కేంద్ర బడ్జెట్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పెద్ద షాక్ ఇచ్చారు. ఇంత వరకు ప్రాపర్టీ అమ్మకంపై ఉన్న ఇండెక్సేషన్ ప్రయోజనాలను రద్దు చేశారు. ఇకపై 15 ఏళ్లు దాటిన స్థిరాస్తిని అమ్మినట్లయితే వచ్చిన లాభంలో 12.5 శాతం పన్నును ప్రభుత్వానికి చెల్లించాలని రూల్ పెట్టారు.ఈ రూల్ తో రియల్ ఎస్టేట్ లో మార్పు చోటుచేసుకుంది. అనేక ప్రాపర్టీ స్టాకులు నేడు కుదేలయ్యాయి. ఇదివరలో స్థిరాస్తి అమ్మకాలపై కేపిటల్ గెయిన్స్ పై ఇండెక్సేషన్ బెన్ ఫిట్స్ కూడిన 10 శాతం పన్ను ఉండేది. ఇక నుంచి స్థిరాస్తి అమ్మగా వచ్చిన లాభాలపై పన్ను కట్టాలని మొత్తానికి షాక్ ఇచ్చింది.

# ఘట్కేసర్ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్

**మేడ్చల్** మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ లోని ప్రభుత్వ ఆస్పత్రిని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సాధారణ ప్రసవాల సంఖ్య పెంచడంతో పాటు, రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య అధికారులను గౌతమ్ ఆదేశించారు. జనరల్ వార్డు రూమ్, ఎక్రే, ప్రయోగశాలను, ఫార్మసీ కేంద్రాన్ని పరిశీలించారు. నిత్యం ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే ఓపీ సంఖ్యను రికార్డుల్లో తనిఖీ చేసి , దయాలసిస్ యూనిట్ను పరిశీలించి రోజుకు ఎంత మంది వస్తున్నారు వారికి అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు . ప్రసూతి వార్డుల్లో పర్యటించి మహిళలను ఆస్పత్రిలో అందుతున్న వైద్యంపై స్వయంగా అడిగి తెలుసుకున్నారు . కలెక్టర్ తనిఖీలు చేస్తుండగా కలెక్టర్ తో పాటు హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ కోట్యా నాయక్, ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, కమిషనర్ సాబేర్ అలీ, కౌన్సిలర్ బండారి ఆంజనేయులు గౌడ్, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు ...

# హోదా కాని ప్యాకేజీ కావాల్సిందే

**పాట్నా** తాను నిరంతరం ప్రత్యేక హోదాను కోరుతూనే ఉన్నానని, ప్రత్యేక హోదా లేదా ప్రత్యేక ప్యాకేజ్ ఏదో ఒకటి ఇవ్వాలని ఎన్‌డీఏ పెద్దలను అడిగానని సీఎం నితీశ్ కుమార్ తెలిపారు. తాను అడిగినందునే చాలా విషయాల్లో సాయం ప్రకటించారని సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రత్యేక హోదా గురించి తాము మాట్లాడుతూనే ఉన్నప్పటికీ ఇందుకు సంబంధించిన నిబంధనలకు గతంలోనే ముగింపు పలికామని చెబుతున్నారని, కాబట్టి బీహార్‌కు ప్రత్యేక సాయం అందించాల్సి ఉందని, అది మొదలైందని ఆయన అన్నారు. ఇక బడ్జెట్ పట్ల సంతృప్తిగా ఉన్నారా? అని మీడియా ప్రశ్నించగా.. ప్రత్యేక హోదా అయినా.. ప్రత్యేక ప్యాకేజీ అయినా ఏదో ఒకటి కావాలని డిమాండ్ చేసిందని తామేనని వ్యాఖ్యానించారు. కాగా ఎన్డీయే భాగస్వామ్య పార్టీలైన టీడీపీ, జేడీయూ అధికారంలో ఉన్న ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకు కేంద్ర బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు చేసిన విషయం తెలిసిందే. బీహార్‌లో రోడ్డు మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.26,000 కోట్ల ఆర్థిక సహాయాన్ని బడ్జెట్‌లో కేంద్రం కేటాయించింది. అంతేకాకుండా పలు ప్రాజెక్టులను కూడా ప్రకటించిన విషయం తెలిసిందే

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుకు ఆమోదం

**విజయవాడ** తాము అధికారంలోకి వస్తే వివాదాస్పద ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేస్తామని కూటమి ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ దిశగా నేడు కీలక పరిణామం చోటుచేసుకుంది. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు బిల్లుకు ఏపీ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు నుంచి అనుమతి తీసుకున్న అనంతరం... రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు బిల్లును ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా, స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఒక్క ఇంగ్లీషు పదం కూడా లేకుండా సభా వ్యవహారాలు నడిపించడం విశేషం. దాంతో ఆయనను సభ్యులందరూ అభినందించారు. "మంత్రి గారి ప్రతిపాదన సభా సమక్షంలో ఉంది. ఇప్పుడు విషయం ఏమిటంటే... ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల యాజమాన్య చట్టం రద్దు బిల్లు-2024ను ప్రవేశపెట్టారు. ఈ ప్రతిపాదన పట్ల సభలో సుముఖంగా ఉన్నవారు అవును అనండి... వ్యతిరేకంగా ఉన్నవారు కాదు అనండి" అంటూ అయ్యన్నపాత్రుడు పూర్తిగా తెలుగులో మాట్లాడారు. అందరూ అవును అన్నారు కాబట్టి ఈ ప్రతిపాదన ఏకగ్రీవంగా ఆమోదించడమైనది అంటూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. దీనిపై శాసనసభా వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ పైకి లేచి... మొట్టమొదటిసారిగా అసెంబ్లీలో తెలుగులో మాట్లాడి బిల్లును ప్రవేశపెట్టడం హర్షణీయం అని అయ్యన్నపాత్రుడిని అభినందించారు. పైగా, మా అందరికీ ఇష్టమైన బిల్లును తెలుగులో మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు సార్ అంటూ చమత్కరించారు. ఈ రోజు నుంచి మీరొక నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు... మీకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను అంటూ పయ్యావుల పేర్కొన్నారు

# భారీగా తగ్గిన వెండి, బంగారం ధరలు

**ముంబై, జూలై 23** ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం మూడో దఫా తొలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. బడ్జెట్‌లో బంగారం, వెండికి సంబంధించి భారీ ప్రకటనలు చేశారు. దీంతో బంగారం ధర ఒక్కసారిగా పడిపోయింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం ముగిసే సమయానికి బంగారం ధర 10 గ్రాములకు దాదాపు రూ.4000 తగ్గింది. ముంబైలో బంగారం ధర రూ.3531 తగ్గింది. పూణెలో బంగారం ధర రూ.3526 తగ్గింది. జలగావ్‌లో బంగారం ధర 3వేలు తగ్గింది. గోండియాలో బంగారం ధర రూ.400, వాషిమ్‌లో రూ.2800 తగ్గింది.ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు బడ్జెట్‌లో బంగారం, వెండిపై కస్టమ్స్ సుంకాన్ని తగ్గిస్తున్నట్లు ప్రకటించడంతో బంగారం, వెండి చౌకగా మారాయి. ఎందుకంటే దానిపై కస్టమ్స్ సుంకాన్ని 6%కి తగ్గించారు. ఆ ప్రభావం వెంటనే బంగారం ధరలపై పడింది. బంగారం ధర రూ.4,000 తగ్గగా, వెండి ధర కూడా గణనీయంగా పడిపోయింది. ఓఅచీలో గోల్డ్ ఫ్యూచర్స్ ట్రేడింగ్ సమయంలో, మంగళవారం 10 గ్రాములకు రూ.72,850 స్థాయిని తాకింది. బంగారంపై కస్టమ్ డ్యూటీ తగ్గింపు ప్రకటన తర్వాత బాగా పడిపోయింది. ఇప్పుడు బంగారం ధర 10 గ్రాములు రూ.68,500 స్థాయికి చేరుకుంది.ఓ వైపు బంగారం ధర తగ్గగా, మరోవైపు వెండి ధర కూడా పడిపోయింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో వెండి ధర రూ.89,015కి చేరగా, అకస్మాత్తుగా రూ.4,740 తగ్గింది. ఇప్పుడు కిలో వెండి ధర రూ.84,275 తగ్గింది.ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన ప్రసంగంలో బంగారం, వెండిపై కస్టమ్స్ సుంకాన్ని 10 శాతం నుంచి 6 శాతానికి తగ్గించారు. ప్రాథమిక కస్టమ్ డ్యూటీ 5 శాతం, అగ్రి ఇన్‌ఫ్రా అండ్ డెవలప్‌మెంట్ సెస్ 1 శాతం. ఇది కాకుండా, ప్లాటినంపై ఇప్పుడు సుంకాన్ని 6.4 శాతానికి పెంచారు. దిగుమతి చేసుకునే ఆభరణాలపై కస్టమ్స్ సుంకాన్ని కూడా తగ్గించారు.బంగారం మరియు వెండిపై కస్టమ్స్ సుంకం 6%కి తగ్గించబడింది, ఇది దేశీయ ధరలను కూడా తగ్గించవచ్చు మరియు బంగారం డిమాండ్‌ను పెంచుతుంది. బంగారం మరియు వెండిపై ప్రస్తుత సుంకం 15%, ఇందులో 10% ప్రాథమిక కస్టమ్స్ సుంకం మరియు 5% వ్యవసాయ మౌలిక సదుపాయాల అభివృద్ధి సెస్ ఉన్నాయి. ఆర్థిక మంత్రి ప్రకటన తరువాత, ఇప్పుడు ప్రాథమిక కస్టమ్ డ్యూటీ 5 శాతం కాగా, సెస్ 1 శాతం ఉంటుంది.

# సిద్దిపేటకు జాతీయ స్థాయి గుర్తింపు రావడం సంతోషం

**సిద్దిపేట** సిద్దిపేట జాతీయ స్థాయిలో గుర్తింపు సంతోషం. విజన్ ఉన్న నాయకుడు హరీష్ రావు తోనే ఇలాంటి విజయాలు సిద్దిపేట ప్రజల సొంతం అయ్యాయని బీఆర్ఎస్ నేతలు అన్నారు. మంగళవారం నాడు మాజీ జడ్పీ చైర్మన్ రోజా రాధాకృష్ణ శర్మ, ఇతర . బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మీడియాతో మాట్లాడారు.మన నాయకులు హరిశ్ రావు కృషి. వినూత్న రీతిలో కొత్త పథకాలు పెట్టి జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చింది. భారత ఆర్థిక సర్వే లో సిద్దిపేట చోటు సంతోషం. స్టీల్ బ్యాంకు గురించి సర్వే ద్వారా దేశానికి ఆదర్శంగా ఉంది. ప్లాస్టిక్ రహిత జిల్లా సిద్దిపేట లక్ష్యం హరిశ్ ఆలోచన. గ్రామ, మండల, మున్సిపల్ స్థాయి లో స్టీల్ బ్యాంక్ అడుగులు. ప్లాస్టిక్ పదం లేకుండా చేసే ప్రయత్నం ఇది.క్యాన్సర్ నియంత్రణ కోసం దూరదృష్టితో స్టీల్ బ్యాంకు అంకురార్పణ జరిగింది. ఎమ్మెల్యే హరిశ్ ప్రయత్నాలకు కేంద్రం లో గుర్తింపు వచ్చింది. స్టీల్ బ్యాంక్ గూర్చి మొదట చాలా అనుమానాలు ఉండే వాటిని అధిగమించి జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చింది. సిద్దిపేట అన్ని అంశాల్లో రోల్ మోడల్. హరితహారం ద్వారా పచ్చని జిల్లా. ఒక మంచి విజన్ ఉన్న నాయకుడు హరిశ్ దొరకడం సంతోషం. 2014నుంచి ఇప్పటివరకు 45 అవార్డులు వచ్చాయి. గత ఐదు ఏండ్ల క్రింద పారిశుధ్యం లోపంతో జిల్లా అస్తవ్యస్తంగా ఉండేది. అలాంటి సిద్దిపేట నేడు స్వచ్ఛంగా మారింది. హరితహారం ద్వారా ఇంటికి మొక్కలు పంపిణీ. చెత్త సేకరణ ద్వారా జిల్లాలో ఇంటింటికి చెత్త బట్టలు ఇచ్చి స్వచ్ఛతకు నిదర్శనం అయ్యింది.

## ఓ వైపు ఆనందం.. మరోవైపు భయం..
# విడుదలకు క్యూ కడుతున్న మీనాక్షి సినిమాలు



మిస్ ఇండియా మీనాక్షి చౌదరి స్పీడ్ చూస్తుంటే.. వచ్చే ఏడాదికి టాప్ హీరోయిన్ అయి కూర్చునేలా ఉంది. ఆమె లైనప్ అలా ఉంది మరి. 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' సినిమాతో టాలీవుడ్‌లోకి అడుపెట్టిన ఈ అందాలభామ.. రెండో సినిమా 'హిట్ 2'తో హిట్ అందుకున్నది. అక్కడి నుంచి అవకాశాలు ఈ ముద్దుగుమ్మకి క్యూ కట్టాయి. తమిళ అగ్రహీరో విజయ్‌కు జోడీగా తాను నటించిన పాన్‌ఇండియా సినిమా '%+గూూ%' సెప్టెంబర్ 5న విడుదల కానుంది. దుల్కర్ సల్మాన్‌కు జోడీగా నటించిన 'లక్కీభాస్కర్' సెప్టెంబర్ 7న విడుదల కానుంది. విశ్వక్‌సేన్‌తో జతకట్టిన 'మెకానిక్ రాకీ' అక్టోబర్ 31న రానుంది. వెంకటేశ్, అనిల్ రావిపూడిల సినిమాలో కూడా మీనాక్షి చౌదరే కథానాయిక. వీటితోపాటు వరుణ్‌తేజ్ 'మట్కా'. ఈ లైనప్ గురించి మీనాక్షిని అడిగితే 'అంతా గాడ్ గ్రేస్. పైగా చేస్తున్నవన్నీ పాన్ ఇండియా సినిమాలే. ఓ వైపు ఆనందంగా.. మరోవైపు భయంగా ఉంది. అటు యంగ్‌స్టర్స్‌తోనూ, ఇటు సీనియర్ హీరోలతోనూ చేసే ఛాన్స్ బహుశా నాకే దక్కిందేమో..' అంటూ ఆనందం వెలిబుచ్చింది మీనాక్షి చౌదరి.

# డబుల్ ఇస్మార్ట్‌తో..
# డబుల్ ఎంటర్‌టైన్‌మెంట్ గ్యారెంటీ

రామ్ పోతినేని కథానాయకుడిగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందిస్తున్న 'డబుల్ ఇస్మార్ట్' చిత్రం ఆగస్ట్ 15న ప్రేక్షకుల ముందుకురాబోతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల థియేట్రికల్ రైట్స్‌ని ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ సొంతం చేసుకున్నది. ఈ పాన్ ఇండియా చిత్రాన్ని భారీ స్థాయిలో విడుదల చేయబోతున్నామని ప్రైమ్‌షో సంస్థ నిర్మాతలు నిరంజన్ రెడ్డి, చైతన్యరెడ్డి తెలిపారు. ఇప్పటివరకు విడుదల చేసిన పాటలు, ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభించిందని, ఈ సినిమాలో ఓల్డ్‌సిటీ శంకర్‌గా రామ్ పాత్ర మాస్ అంశాలతో ఆకట్టుకుంటుందని, ప్రేక్షకులకు డబుల్ ఎంటర్‌టైన్‌మెంట్ గ్యారంటీ అని చిత్ర బృందం పేర్కొంది. కావ్య థాపర్, అలీ, గెటప్ శ్రీను తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: శ్యామ్ కె. నాయుడు, జియాని జియాన్నెలి, సంగీతం: మణిశర్మ, నిర్మాతలు: పూరి జగన్నాథ్, ఛార్మికౌర్, రచన-దర్శకత్వం: పూరి జగన్నాథ్.



## వరుసగా ఫ్లాప్ దర్శకులతో సినిమాలు చేస్తున్న
# మెగా హీరో.. ఎవరంటే?



'ముకుంద' చిత్రంతో హీరోగా అరంగ్రేటం చేశాడు మెగా హీరో కొణిదెల వరుణ్‌తేజ్ ఆ తరువాత తొలిప్రేమ, ఫిదా వంటి విజయాలతో యూత్‌లో మంచి క్రేజ్‌ను తెచ్చుకున్నాడు. ఇక గద్దల కొండ గణేష్‌తో మాస్ హీరో అనిపించుకున్న ఈ కొణిదెల వారసుడు ఎఫ్-2, ఎఫ్-3 చిత్రాలతో మంచి కామెడీ టైమింగ్ వున్న హీరోగా ప్రూవ్ చేసుకున్నాడు. అయితే ఈ మధ్య కాలంలో వరుణ్‌తేజ్ నటించిన ఆపరేషన్ వాలంటైన్, గాండీవధారి అర్జున చిత్రాలు బిగ్గెస్ట్ ఫ్లాప్ చిత్రాలుగా నిలిచాయి. అయితే ఇప్పటి వరకు అతని కెరీర్‌లో బిగ్గెస్ట్ కమర్షియల్ హిట్ అంటూ ఏమీ లేదు. దీంతోపాటు వరుస ఫ్లాప్‌ల తరువాత కూడా ఈ హీరో ఇటీవల ఫ్లాప్ సినిమాలు ఇచ్చిన దర్శకుల సినిమాల్లో నటించడానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ఆశ్చర్యంగా వుంది. ప్రస్తుతం పలాస దర్శకుడు కరుణ్‌కుమార్ దర్శకత్వంలో మట్కా పేరుతో ఓ సినిమాలో నటిస్తున్నాడు వరుణ్. ఇటీవల శ్రీదేవి సోడా సెంటర్ వంటి డిజాస్టర్ సినిమాను రూపొందించాడు కరుణ్‌కుమార్. దీంతో పాటు వరుణ్ మరో రెండు సినిమాలు అంగీకరించాడు. రవితేజతో టచ్ చేసి చూడు వంటి ఫ్లాప్ సినిమాను తెరకెక్కించిన విక్రమ్ సిరికొండ దర్శకత్వంలో ఓ చిత్రంతో పాటు నితిన్‌తో మ్యాస్ట్రో చిత్రంతో పాటు లైక్ అండ్ షేర్ వంటి ఫ్లాప్ చిత్రాలను రూపొందించిన మేర్లపాక గాంధీ దర్శకత్వంలో సినిమా చేయడానికి అంగీకరించారు. గత మూడేండ్లలో ఎలాంటి హిట్‌లు లేని దర్శకులతో వరుణ్ వరుస సినిమాలు చేయడం అందర్ని ఆశ్చర్యపరుస్తోంది. సాధారణంగా సినీ పరిశ్రమలో హీరోలు సక్సెస్ చుట్టు తిరుగుతుంటారు. సక్సెస్‌ఫుల్ దర్శకుల సినిమాల్లో నటించడానికే అంగీకరిస్తారు. అయితే వరుణ్ కమిట్‌మెంట్స్ కూసి అందరూ షాక్ అవుతున్నారు. అయితే వరుణ్ స్ట్రాజటీ ఏమిటో ఆయనకే తెలియాలి. ఒకటి, రెండు ఫ్లాప్‌లతోనే వారి ప్రతిభను అంచనా వేయకూడదనే లాజిక్‌ను వరుణ్ ఫాలో అవుతున్నాడు కాబోలు..!

# 'స్కూల్ లైఫ్' మొదలైంది

పులివెందుల మహేష్ స్వీయ దర్శకత్వంలో హీరోగా నటిస్తున్న 'స్కూల్ లైఫ్' చిత్రం ఇటీవల హైదరాబాద్‌లో ప్రారంభమైంది. నైనీషా, రాహుల్ త్రిశూల్ నిర్మాతలు. సావిత్రి కృష్ణ కథానాయిక. ముహూర్తపు సన్నివేశానికి యువ హీరో కిరణ్ అబ్బవరం క్లాప్‌నిచ్చారు. క్రౌడ్ ఫండింగ్ ద్వారా ఈ సినిమా రూపొందిస్తున్నామని పులివెందుల మహేష్ తెలిపారు. సెప్టెంబర్‌లోగా సింగిల్ షెడ్యూల్‌లో చిత్రాన్ని పూర్తి చేస్తామని నిర్మాతలు పేర్కొన్నారు. సుమన్, ఆమని తదితరులు ఈ చిత్రంలో నటిస్తున్నారు.



# లావుగా ఉన్నావు హీరోయిన్‌గా పనికిరావు అన్నారు : అపర్ణా బాలమురళి



మలయాళ బ్యూటీ అపర్ణా బాలమురళి గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. సూర్య 'ఆకాశం నీ హద్దురా' సినిమాతో తెలుగుతో పాటు తమిళంలో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా హిట్ అయిన భామకి మాత్రం అవకాశాలు అంతంతా మాత్రంగానే ఉన్నాయి. ఈ సినిమా అనంతరం పలు తమిళ మలయాళ సినిమాల్లో కనిపించిన అపర్ణా తాజాగా 'రాయన్' తో ప్రేక్షకుల ముందుకు రానుంది. కోలీవుడ్ నటుడు ధనుష్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న ఈ మూవీలో సందీప్ కిషన్‌కు జోడిగా అపర్ణా నటిస్తుంది. అయితే ఈ సినిమా జూలై 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక విడుదల తేదీ దగ్గరపడటంతో వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది అపర్ణా. ఈ క్రమంలోనే ఒక ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలను పంచుకుంది. అందరూ లావుగా ఉన్నావు అమ్మ పాత్రలు చేస్తావా అని కామెంట్లు చేసేవారని తెలిపింది. తాను సినిమా రంగంలోకి వచ్చిన కొత్తలో సన్నగా ఉండేదాన్ని. అప్పుడే జీవి ప్రకాశ్‌తో సర్వం తాలమయం అనే సినిమా చేశాను. అయితే ఈ సినిమా అనంతరం అనుకోకుండా లావయ్యాను. దీంతో ఆఫర్స్ తగ్గిపోయాయి. ముఖ్యంగా ఎవరిని కలిసిన మీకు అమ్మ పాత్రే సూట్ అవుతుంది అంటూ మొహం మీద చెప్పేవారు. ఈమె హీరోయిన్‌గా పనికిరాదు అన్న కామెంట్లు కూడా వెనక నుండి వినిపించాయి. సోషల్ మీడియాలో కూడా నా మీద ట్రోల్స్ వచ్చేవి. అవి చూసి మొదట్లో చాలా బాధపడ్డాను. ఇండస్ట్రీలోకి అస్సలు రాకుండా ఉండాల్సింది అని అనుకున్నాను. లాక్ డౌన్ కంటే ముందు సుధ కొంగరా సినిమా 'ఆకాశం నీ హద్దురా కు ఆడిషన్ జరిగితే వెళ్లాను. సుధా మేడమ్ నా నటన చూసి ఒకే చేసింది. ఈ సినిమాలో నేను ఉంటాను అని కూడా ఎప్పుడు అనుకోలేదు. ఈ సినిమాలో బొమ్మి పాత్ర నాకు మంచి పేరు తెచ్చి పెట్టింది. ఇప్పుడు రాయన్‌లో చేస్తున్నా ఇది కూడా నాకు గుర్తుండిపోయో పాత్ర అవుతుందంటూ అపర్ణా చెప్పుకోచ్చింది.

# పోలీస్ పవర్‌ని తెలిపే సినిమా

'మగధీర'లో ప్రతినాయకుడిగా సత్తాచాటి, నటుడిగా తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్న దేవ్‌గిల్ హీరోగా రూపొందుతోన్న చిత్రం 'అహెూ! విక్రమార్క'. పేట త్రికోటి దర్శకుడు. ఈ చిత్రం ఆగస్ట్ 30న పాన్‌ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ సినిమా పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఇందులో దేవ్‌గిల్ పవర్‌ఫుల్ పోలీస్ అధికారిగా నటిస్తున్నట్టు ఈ పోస్టర్ చెబుతున్నది. పోలీసుల అకింతభావాన్నీ, గొప్పతనాన్నీ ఈ సినిమాలో చూపించనున్నామని, నటుడిగా తనలోని కొత్త కోణాన్ని ప్రేక్షకులు చూస్తారని దేవ్‌గిల్ చెప్పారు.



# రానా నాయుడు -2 లో అదే కంటెంట్ వుంటుందా?

విక్టరీ వెంకటేశ్, రానా దగ్గుబాటి ప్రధాన పాత్రల్లో నటించిన రానా నాయుడు వెబ్ సిరీస్ ఏడాది క్రితం విడుదలైంది. దీనిని సుపర్ణ్ వర్మ, కరణ్ అన్షుమన్ కలిసి దర్శకత్వం వహించారు. ఈ సిరీస్ ని దగ్గుబాటి అభిమానులు భారీ స్థాయిలో వీక్షించారు. ఈ సిరీస్ లో హీరో వెంకటేష్ , రానా తండ్రి కొడుకులు లాగా మొదటిసారి కలిసి నటించారు. ఈ వెబ్ సిరీస్ పై చాలా విమర్శలు వచ్చాయి. విక్టరి వెంకటేష్ లాంటి ఫ్యామిలి కథానాయకుడు, రానా లాంటి హీరోలు ఇలాంటి బోల్డ్ కంటేంట్, అడల్ట్ కంటేంట్ ఉన్న సిరీస్ లు చేయడం ఏంటనీ చాలా విమర్శలు ఎదురుకున్నారు. ఇంత పెద్ద హీరో ఇలాంటి సినిమాలు చేయాల్సిన ఖర్మ ఏంటని కొంతమంది బాహాటంగానే విమర్శించారు.
అయితే తాజాగా ఈ సిరీస్ సీజన్ -2 రాబోతుందని మేకర్స్ ప్రకటించారు. ఈ సిరీస్ రెండవ భాగం షూటింగ్ ప్రారంభమైనట్లుగా నెట్ ఫ్లిక్స్ ఒక వీడియోను విడుదల చేసింది . ఈ వీడియోలో రానా దగ్గుబాటి, విక్టరి వెంకటేష్, బాలీవుడ్ హీరో అర్జున్ రాంపాల్ కనిపిస్తున్నారు. సెకండ్ సిరీస్ లో అర్జున్ రాంపాల్ విలన్ గా నటిస్తున్నట్లు సమాచారం. అయితే సీజన్ -2 కూడా అదేవిధంగా బోల్డ్ గా ఉండబోతుందా అంటూ ఆల్రెడీ ట్రోల్స్ మొదలయ్యాయి. త్వరలోనే రానా నాయుడు-2 ప్రేక్షకుల ముందుకు రాబోతుందని మేకర్స్ వెల్లడించారు.
నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సీరిస్ రానుంది. త్వరలోనే టెలికాస్ట్



# పద్మారావు నగర్‌లో

# సవాల్ విసురుతున్న అక్రమ నిర్మాణాలు

**- జిహెచ్ఎంసి నిబంధనలు వీళ్లకు వర్తించవా..?**

**- మీకేంటి.. మాకేంటి బహుళ అంతస్తుల నిర్మాణంలో**

**- ప్రభుత్వానికి కోట్లలో గండి కొడతాం అయితే ఏంది**




ప్రజాప్రశ్న

పద్మారావు నగర్ లో

భారీ అక్రమ నిర్మాణం

- చైన్ మెన్ ల కనుసైగల్లో అక్రమ నిర్మాణాలు

- కూల్చివేతలు లేవు నోటీసులు లేవు ఒన్లీ కలెక్షన్ లతో కాసుల పంట

**సికింద్రాబాద్ ( ప్రశ్న న్యూస్)** బేగంపేట్ సర్కిల్ లో టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది డ్యూటీ చేయడంలో పూర్తిగా విఫలం చెందారు. జీతాలు అందిపుచ్చుకునేది ప్రభుత్వ ఆఫీసుల్లో పని చేసేది ఆక్రమ నిర్మాణదారులకు అన్న చందంగా ఉంది బేగంపేట్ సర్కిల్ పరిస్థితి. బేగంపేట సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడానికి అధికారులు వెనుకడుతున్నారు. అవినీతి అక్రమాలే తమ డ్యూటీ అన్నట్లుగా టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది విధులు నిర్వహించడం పై స్థానికులు మండిపడుతున్నారు. పద్మారావు నగర్ లోని అక్రమ నిర్మాణం పై గతవారం ప్రజా ప్రశ్న దినపత్రికలో ప్రచురింపబడిన కథనంపై అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదంటే ఏ స్థాయిలో అవినీతికి పాల్పడుతున్నారో అర్థం చేసుకోవచ్చు. టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది ఆక్రమ నిర్మాణదారులతో ఏకమై జిహెచ్ఎంసి కి కోట్ల ఆదాయాన్ని గండి కొడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

పద్మారావు నగర్లో పక్కింటి నెంబర్ 6-1- 339/7 అక్రమ నిర్మాణం జరుగుతున్న ఇప్పటివరకు టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి నోటీసులు జారీ చేయలేదని అక్రమ నిర్మాణంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని అక్రమ నిర్మాణదారునికి పూర్తిగా సహాయ సహకారాలు అందజేస్తున్నారన్న ఆరోపణలు వెలుగులోకి వస్తున్నాయి. గత కొన్ని రోజులుగా ఏసిపి క్రిస్టఫర్ లీవ్ లో ఉండడంతో ఇదే అదనుగా అక్రమ నిర్మాణదారులు అనుమతులకు మించి నిర్మాణాలు చేపడుతున్నారన్న బేగంపేట సర్కిల్ చైన్ మెన్ లు పట్టించుకోవడం లేదనీ పూర్తిగా సహకరించి అక్రమ నిర్మాణాలను భారీ స్థాయిలో చేయించడం వాళ్లకు అనవాయితీగా మారిందని ప్రజలు వ్యంగ్యంగా చెప్పుకుంటున్నారు.

## అక్రమ నిర్మాణాలలో చైన్ మెన్ లదే పూర్తి హవా..

బేగంపేట్ సర్కిల్ లో అధికారులు సిబ్బంది కీ మించిన జోరు ఏ ప్రధానమంత్రికి కూడా లేదు. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్న సిబ్బంది కలదనీ లక్షలలో జీతాలు ఉన్న అన్ని జేబులు నిండుగా కావాలన్నా చందంగా నడుస్తుంది చైన్ మెన్ ల అవినీతి దందా. నోటీసులు ఇవ్వకుండా.. పర్మిషన్లు చెప్పకుండా.. అక్రమ నిర్మాణదారులకు మద్దతుగా డ్యూటీలకి లేటుగా.. ఇంటికి తొందరగా.. ఇలా అన్ని సౌకర్యాలతో సౌకర్యమైన ఉద్యోగం చైన్ మేన్ లకు సొంతం. జిహెచ్ఎంసి ఖజానాకు గండి పడితే ఏ.? మా జేబులు నిండితే చాలుగా అంటున్నారు జిహెచ్ఎంసి లోని చైన్ మెన్ లు. ఫిర్యాదుదారులకు దురుసుగా సమాధానం చెబుతూ విలేకరులను బెదిరిస్తూ రాసుకుంటే రాసుకోండి అంటూ అక్రమ నిర్మాణదారులకు మద్దతుగా నిలుస్తున్నారు. జిహెచ్ఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్ తక్షణమే చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలంటూ ప్రజలు కోరుతున్నారు.

# పారని రేవంత్ పాచిక..

# మారని కేంద్రం తీరు

**- బడ్జెట్‌లో తెలంగాణకు కేంద్రం మొండిచెయ్యి - సీఎం రేవంత్ రెడ్డి స్ట్రాటజీ ఫెయిల్**

**- స్పీచ్‌లో తెలంగాణ పేరు కూడా ప్రస్తావించని కేంద్రం**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కేంద్ర ప్రభుత్వం మంగళవారం బడ్జెట్ ప్రవేశపెట్టింది. 2024-25 సంవత్సరానికి గానూ పూర్తి బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. అయితే ఈ బడ్జెట్‌లో తెలంగాణకు ఎప్పటిలాగే నరేంద్ర మోదీ సర్కారు మళ్లీ మొండిచెయ్యే చూపించింది. శుష్కప్రియాలు, శూన్య హస్తాలు అంటూ మాజీ సీఎం కేసీఆర్ ఎప్పుడూ చెప్పే డైలాగ్ మాదిరిగానే తెలంగాణకు బడ్జెట్‌లో కేటాయింపులు ఉన్నాయి. పక్కనున్న తెలుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌పై వరాల జల్లు కురిపించిన కేంద్రం బడ్జెట్ స్పీచ్ మొత్తంలో కనీసం ఒక్కసారంటే ఒక్కసారి కూడా తెలంగాణ పేరు ప్రస్తావించకపోవటం శోచనీయం. గతంలో కేసీఆర్ ప్రభుత్వం, మోదీ సర్కార్‌తో సఖ్యంగా లేకపోవటం వల్లే తెలంగాణపై కేంద్రం శీతకన్ను వేసిందని భావించగా ఇప్పుడు కేంద్రంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సఖ్యంగా ఉన్నా అదే వైఖరి పాటించటం గమనార్హం. కేంద్ర బడ్జెట్ చూసిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి స్ట్రాటజీ ఫెయిల్ అయ్యినట్టుగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కేంద్రంలో తమ పార్టీ ప్రతిపక్షంగా ఉన్నప్పటికీ రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా పెట్టుకుని సీఎం రేవంత్ రెడ్డి తన మంత్రి బృందంతో ప్రధాన మంత్రి మోదీని కలిశారు. కేంద్ర మంత్రులను కూడా ఇప్పటికే పలుమార్లు కలిసి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తులు చేశారు. గతంలో మోదీ సర్కారుతో కేసీఆర్ విభేదించటం, విమర్శించటం వల్లే రాష్ట్రానికి ఎలాంటి నిధులు కేటాయించలేదని.. పార్టీలుగా ప్రత్యర్థులైనప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుగా సత్సంబంధాలు కొనసాగించటం వల్ల రాష్ట్రానికి మేలు జరుగుతుందని రేవంత్ సర్కార్ భావించింది. ఈ మేరకే గతంలోనూ రాష్ట్రానికి రావాల్సిన నిధులు, అవసరాలపై మోదీని కలిసి వినతి పత్రం సమర్పించగా బడ్జెట్‌కు ముందు కూడా కేంద్ర మంత్రులను మళ్లీ కలిసి మరోసారి తమ విజ్ఞప్తులు చేశారు. ఈక్రమంలోనే.. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్ దీప్ సింగ్ పూరీ, జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను కలిశారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న 500కే గ్యాస్ సిలిండర్ పథకానికి, మూసీ ప్రక్షాళనతో పాటు జల్ జీవన్ మిషన్‌కు నిధులు




కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కానీ బడ్జెట్‌లో కనీసం తెలంగాణ పేరును కూడా ప్రస్తావించకపోవటంతో ఆ స్ట్రాటజీ ఫెయిల్ అయినట్టయింది. ఫలితంగా కేంద్ర బడ్జెట్ తెలంగాణ ప్రజలను పూర్తిగా నిరాశపర్చింది. ఇదిలా ఉంటే ప్రక్కనే ఉన్న ఏపీకి మాత్రం రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్లు సాయం సర్దుబాటు చేస్తామని కేంద్రం ప్రకటించింది. పోలవరం సత్వర నిర్మాణానికి సాయం అందిస్తామని ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఏపీలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని ప్రకటించారు. విశాఖ-చెన్నై, ఓర్వకల్లు- బెంగళూరు మధ్య ఏర్పాటు చేయబోయే ఇండస్ట్రీ కారిడార్లకు నిధులు కేటాయిస్తామని ప్రకటించటం గమనార్హం. మరోవైపు తెలంగాణ నుంచి బీజేపీ తరపున 8 మంది ఎంపీలు గెలవటం అందులో ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉన్నా కూడా కేంద్రం వివక్ష చూపటమనేది ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. కేసీఆర్ ప్రభుత్వంలోనూ ఇలాగే చేసిన కేంద్రం ఇప్పుడు రేవంత్ సర్కారులోనూ బడ్జెట్‌లో రిక్తహస్తమే చూపించటం తెలంగాణ ప్రజలపై వివక్ష చూపటమేనని నేతలు మండిపడుతున్నారు.

## బడ్జెట్‌పై చర్చ సమాధానం

## ఒకే రోజులో పూర్తి కావాలనడం సరికాదు

**- తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులపై కక్ష గట్టింది**

**- బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు**



**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్)** బడ్జెట్‌పై చర్చ సమాధానం ఒకే రోజులో పూర్తి కావాలనడం సరికాదని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు తెలిపారు. బడ్జెట్‌పై చర్చించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా లేదని విమర్శలు గుప్పించారు. బడ్జెట్ చర్చను నాలుగు రోజులకు కుదించారని, కనీసం 15 రోజులు బడ్జెట్ సమావేశాలు జరపాలని బిఎసిలో డిమాండ్ చేశామన్నారు. బిఎసి సమావేశం అనంతరం అసెంబ్లీలో మీడియా పాయింట్ వద్ద హరీష్ రావు మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులపై కక్ష గట్టిందని, రేపు నిరుద్యోగుల సమస్యలపై చర్చ పెట్టాలని ప్రతిపాధించామని, లక్షలాది నిరుద్యోగులను కాంగ్రెస్ మోసం చేసిందని ధ్వజమెత్తారు. నిరుద్యోగులపై అక్రమ కేసులు పెడుతున్నారని, ప్రధాని ప్రతిపక్షంగా నిరుద్యోగుల తరపున పోరాటం చేస్తామని హెచ్చరించారు.మరో ఎనిమిది సమస్యలను ప్రభుత్వం ముందుకు తీసుకొచ్చామని, శాంతి భద్రతల నిర్వహణలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లో భయానక వాతావరణం ఏర్పడిందని, చేనేత రంగంపై ప్రభుత్వం నిర్లక్ష్యం గురించి చర్చ జరపాలని, బాండ్ పేపర్లు, ఆరు గ్యారంటీలపై చర్చించాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీలో ఆంక్షలు పెట్టి రైతుల్ని ఇబ్బంది పెడతున్నారని, డిసెంబర్ 9 తరువాత ఉన్న వడ్డీ రైతులే కట్టాలని చెప్పడం సరికాదని, పంటలకు బోనస్, రైతు భరోసాపై చర్చ జరగాలని, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతికి నిధులు ఎందుకు ఎత్తేశారని అడిగారు. స్థానిక సంస్థలను ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల్లో ప్రజారోగ్యం దెబ్బతింటోందని, ఎనిమిది నెలలుగా ఒక్క రూపాయి కూడా పీజు రీయింబర్స్ ఇవ్వలేదని హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తెలంగాణకు గుండు సున్నా

**- కేంద్ర బడ్జెట్‌పైన భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందన**



**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్)** తెలుగు కోడలు నిర్మలా సీతారామన్ తెలంగాణ రాష్ట్రానికి కూడా ఏమైనా భారీగా బడ్జెట్ లో నిధులు కేటాయిస్తారని ఆశించాం. దక్కింది శూన్యమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మంగళవారం అయన కేంద్ర బడ్జెట్ పై స్పందించారు. రూ. 48 లక్షలు ఇరవై ఒక్కవేల కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేశారు. బడ్జెట్ మొత్తంలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరం. తెలంగాణ రాష్ట్రానికి మరొకసారి దక్కింది గుండు సున్నానే. ఆంధ్రప్రదేశ్ పునర్విజన చట్టంలో దాదాపు 35 హామీల పైన నిర్ణయం తీసుకోవాలని గతంలో కేసీఆర్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. అనేకసార్లు అభ్యర్థిస్తూ లేఖలు కూడా రాశాం. ములుగు యూనివర్సిటీకి అదనపునిధులు, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ.. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఊసే లేదు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోలేవటం లేదు. ఐఐఎం సహా నేషనల్ ఇన్ స్టిట్యూట్స్ వంటి కేంద్ర జాతీయ సంస్థలను ఇవ్వమని మేము కోరినప్పటికీ ఒక్కటి కూడా ఇవ్వలేదని అన్నారు. తెలంగాణ నుంచి ముంబై- నాగపూర్, బెంగళూరు- చెన్నై వంటి మార్గాల్లో పారిశ్రామిక కారిడార్లకు నిధులు అడిగినప్పటికీ వాటి గురించి స్పందన లేదు.

మెగా పవర్ లూమ్ క్లస్టర్ తో పాటు నూతన హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని అడిగిన కూడా కేంద్రం స్పందించలేదు. తెలంగాణ ముఖ్యమంత్రి, మంత్రులు వెళ్లి ఢిల్లీలో అడిగిన వాటిని కూడా పట్టించుకోలేదు తెలంగాణకి మరోసారి ఈ కేంద్ర బడ్జెట్లో దక్కింది గుండుస్తున్నా. తెలంగాణలో 16 స్థానాలను బీజేపీ, కాంగ్రెస్ వంటి జాతీయ పార్టీలకు ఇస్తే ఏం జరిగిందో తెలంగాణ ప్రజలు ఆలోచించాలి. 16 స్థానాలు ఉన్న ఆంధ్రప్రదేశ్ కు, బీహార్ కి దక్కిన నిధులను చూసైనా తెలంగాణ ప్రజలు ఆలోచన చేయాలి. స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష అన్న విషయాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరముంది. ఎందుకు ప్రాంతీయ శక్తులను బలోపేతం చేసుకోవాలో మరోసారి ఈ ఘటన మాకు తెలియజేస్తోందని అన్నారు.పార్లమెంట్లో కూర్చున్న బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు కేంద్ర మంత్రులు ఒక్క మాట కూడా పార్లమెంట్లో మాట్లాడలేదు. ఇదే గులాబీ కండువా కప్పుకున్న ఎంపీలు పార్లమెంట్లో గనుక ఉంటే కేంద్ర వ్యతిరేక వైఖరిని గట్టిగా వ్యతిరేకించే వాళ్ళు. 8 మంది ఎంపీలను ఇచ్చినా బీజేపీ ప్రభుత్వం గుడ్డు సున్నా నిధులు ఇచ్చినందుకు తెలంగాణ ప్రజలు తప్పకుండా బుద్ధి చెప్తారు. ఆంధ్రప్రదేశ్ కి నిధులు ఎక్కువ ఇచ్చినందుకు మాకు ఏం బాధ లేదు. సోదర రాష్ట్రంగా వారికి వచ్చిన కేటాయింపుల పైన, వారు బాగుండాలని కోరుకుంటున్నాం. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం పేరు చెప్పిన ప్రతిసారి ఎక్కడ కూడా తెలంగాణ అనే పదం ప్రస్తావించలేదు. రాజధాని అమరావతి కోసం, పోలవరం తో, పాటు పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యేక నిధులు అందిస్తామని చెప్పారు. ఎపి ఇండస్ట్రీయల్ కారిడార్లకు ప్రత్యేక నిధులు ఇస్తామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ కు ఇచ్చిన భారీ నిధుల పట్ల మాకు ఎలాంటి దుగ్ధలేదు, సంతోషమే. కానీ ఆంధ్రప్రదేశ్ కు బీహార్ కి మాత్రమే ఇచ్చి మిగిలిన 26 రాష్ట్రాలను చిన్న చూపు చూడడం నిజంగా బాధాకరం. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం పేరు చెప్పిన మీరు తెలంగాణ రాష్ట్ర డిమాండ్లను మాత్రం పట్టించుకోలేదని అన్నారు.

# కుర్చీని కాపాడుకొనే బడ్జెట్



**న్యూఢిల్లీ ( ప్రశ్న న్యూస్):** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ (లోక్‌సభలో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ 2024-25పై లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ పెదవి విరిచారు. కేంద్ర బడ్జెట్‌ను 'కుర్చీని కాపాడుకునే బడ్జెట్'గా అభివర్ణించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను 'కాపీ అండ్ పేస్ట్' చేశారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. బడ్జెట్‌లో మిత్రపక్షాలను సంతృప్తిపరిచారని, ఇతర రాష్ట్రాల ప్రయోజనాలను పక్కన పెట్టి మిత్రపక్షాలకు బూటకపు వాగ్దానాలు చేశారని రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. బడ్జెట్ ద్వారా మిత్రులను ఆనందింపజేశారని, ఏఏలకు (అంబానీ, అంబానీ అనే అర్థంతో) ప్రయోజనం చేకూర్చేందుకు సామాన్యులకు ఎలాంటి ఉపశమనం కల్పించలేదని విమర్శించారు. కాంగ్రెస్ మేనిఫెస్టో, మునుపటి బడ్జెట్లకు 'కాపీ అండ్ పేస్ట్' అని విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ కూడా ఎక్స్ వేదికగా బడ్జెట్ 2024-25పై తీవ్ర విమర్శలు గుప్పించింది. ప్రభుత్వం బడ్జెట్ ఆకట్టుకోవడంపై మాత్రమే దృష్టిసారించిందని, చర్యలపై ఫోకస్ చేయలేదని పేర్కొంది. కాపీ-పేస్ట్ ప్రభుత్వం అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించింది. నిరుద్యోగం జాతీయ సంక్షోభం అనే విషయాన్ని ఈ బడ్జెట్ ద్వారా కేంద్రం నిశ్శబ్దంగా అంగీకరించినట్టు అయిందని వ్యాఖ్యానించింది. రాజకీయపరమైన ఒత్తిళ్లు కూడా ఉన్నాయని ఈ బడ్జెట్ ద్వారా అర్థమవుతోందని పేర్కొంది. ఈ మేరకు ఎక్స్ వేదికగా కాంగ్రెస్ పార్టీ స్పందించింది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588